



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com



అక్షరకలం
తెలుగు దినపత్రిక

**విలేఖరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్గిక్యూటివ్స్ కావలెను.

గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు

epaper.aksharakalam.com
aksharakalam@gmail.com

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955



సంపుటి : 17 సంచిక : 175 | 03-08-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00


## మోదీని తప్పించాలని గతంలో

# వాజపేయి, ఇప్పుడు మోహన్ భాగవత్

- 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని భాగవత్ చెప్పారు కానీ మోదీ సిద్ధంగా లేరన్న ముఖ్యమంత్రి
- మోదీకికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాడుతారని వ్యాఖ్య
- బీజేపీకి 150 సీట్లు దాటకుండా చూస్తామన్న రేవంత్ రెడ్డి


వివరాలు 2లో..


75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ సూచించారని, అయితే మోదీ మాత్రం అందుకు సిద్ధంగా లేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మోదీని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజపేయి, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నిం చారని ఆయన అన్నారు. కానీ అది వారి వల్ల కాలేదని, రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ మోదీకి వ్యతిరేకంగా పోరాడుతారని ఆయన తెలిపారు.ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడుతూ, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 150 సీట్లు దాటకుండా చూస్తామని రేవంత్ రెడ్డి అన్నారు.



# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

- సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ
- కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ భవనాలు
- త్వరలో గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి




వార్త 11లో


## త్వరలోనే మూడో అతిపెద్ద

# ఆర్థిక శక్తిగా భారత్

- భారత్ ఎకానమీ 'డెడ్' అన్న ట్రంప్..
- గట్టిగా బదులిచ్చిన ప్రధాని మోదీ
- ట్రంప్ విమర్శలకు మోదీ కౌంటర్
- 2028 నాటికి మూడో స్థానం ఖాయమంటున్న మోర్గాన్ స్టాన్లీ నివేదిక
- ప్రగతి ఫలాలు నిరుపేదలకూ అందుతున్నాయని మోదీ వ్యాఖ్య



భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమీ) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచం లోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, వి మర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడి యాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడు తూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు.


వార్త 2లో




# రాబర్ట్ వాద్రాకు షాక్..

- భూ కుంభకోణం కేసులో ఢిల్లీ కోర్టు నోటీసులు
- ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఎదురుదెబ్బ
- షికోహ్‌పూర్ భూ ఒప్పందాల కేసులో ఢిల్లీ కోర్టు నోటీసులు
- మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్ స్వీకరణ


వార్త 2లో




# పీఎం కిసాన్ నిధుల విడుదల..


వివరాలు 2లో..


- అన్నదాతల ఖాతాల్లో రూ.20,500 కోట్లు జమ
- 20వ విడత నిధులను విడుదల చేసిన ప్రధాని మోదీ
- దేశవ్యాప్తంగా 9.7 కోట్ల రైతుల ఖాతాల్లోకి రూ.20,500 కోట్లు జమ
- ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన కార్యక్రమంలో నిధుల విడుదల
- రైతులకు పెట్టుబడి సాయం అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం

## ఇలాగే కొనసాగితే..

# హిమాచల్ కనుమరుగయ్యే ప్రమాదం ఉంది

సుప్రీంకోర్టు తీవ్ర హెచ్చరిక

హిమాచల్‌లో నెలకొన్న పర్యావరణ సంక్షోభంపై సుప్రీంకోర్టు ఆందోళన


వార్త 2లో




# మోదీని తప్పించాలని గతంలో వాజపేయి, ఇప్పుడు మోహన్ భాగవత్

**75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని భాగవత్ చెప్పారు కానీ మోదీ సిద్ధంగా లేరన్న ముఖ్యమంత్రి**

**మోదీకికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాడుతారని వ్యాఖ్య**

**బీజేపీకి 150 సీట్లు దాటకుండా చూస్తామన్న రేవంత్ రెడ్డి**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ సూచించారని, అయితే మోదీ మాత్రం అందుకు సిద్ధంగా లేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మోదీని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజపేయి, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నిం చారని ఆయన అన్నారు. కానీ అది వారి వల్ల కాలేదని, రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ మోదీకి వ్యతిరేకంగా పోరాడుతారని ఆయన తెలిపారు. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడుతూ, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 150 సీట్లు దాటకుండా చూస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, జేడీఎస్, బీజేడీ, ఆర్జేడీ వంటి ఇతర పార్టీలన్నీ స్వా తంత్ర్యం తర్వాత పుట్టుకొచ్చాయని ఆయన వ్యాఖ్యానించారు. కా ంగ్రెస్ గెలిచినా, ఓడినా ప్రజల్లోనే ఉంటుందని, కానీ ఇతర పార్టీలు గెలిస్తే కుర్చీలో, ఓడిపోతే ఇంట్లో ఉంటాయని ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దేశానికి ఏం చేసిందని కొందరు విమర్శిస్తున్నారని, కానీ 140 ఏళ్ల క్రితమే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం మొదలుపెట్టిందని ఆయన అన్నారు. భారత్ నుంచి ఉగ్రవాదులను తరిమికొట్టేందుకు ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగం చేశారని ఆయన అన్నారు. యూపీఏ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవిని త్యాగం చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాహుల్ గాంధీ తలుచుకుంటే 2009లోనే ప్రధానమంత్రి అయ్యేవారని ఆయన అన్నారు. బీజేపీ, సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించాయని, కానీ ఆయన రాజీపడలేదని ఆయన వ్యాఖ్యానించారు.

# రాబర్ట్ వాద్రాకు షాక్..

**భూ కుంభకోణం కేసులో ఢిల్లీ కోర్టు నోటీసులు**

**ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఎదురుదెబ్బ**

**షికోహ్‌పూర్ భూ ఒప్పందాల కేసులో ఢిల్లీ కోర్టు నోటీసులు**

**మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్ స్వీకరణ**

**వాద్రాతో పాటు మరో 10 మందికి కూడా కోర్టు నుంచి పిలుపు**

**ఆగస్టు 28న తదుపరి విచారణకు హాజరు కావాలని ఆదేశం**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాకు షికోహ్‌పూర్ భూ ఒప్పందాల కేసుకు సంబంధించి ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు శనివారం విచారణకు స్వీకరించింది. ఈ మనీలా ండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రాతో పాటు మొత్తం 11 మందికి కోర్టు నోటీసులు పంపింది. తదుపరి విచారణను ఆగస్టు 28వ తేదీకి వాయిదా వేసింది. ఆ రోజున వాద్రా తన వాదనలను కోర్టు ముందు వినిపించాల్సి ఉంటుంది. గురుగ్రామ్‌లోని షికోహ్‌పూర్ గ్రామంలో 3.53 ఎకరాల భూమిని అక్రమ మార్గాల్లో కొనుగోలు చేశారనే ఆరోపణలపై రాబర్ట్ వాద్రా సహా పలువురిపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ లావాదేవీల ద్వారా వచ్చిన నేరపూరిత ఆదాయాన్ని వాద్రా నియంత్రణలో ఉన్న పలు కంపెనీల ద్వారా మళ్లించినట్లు దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా, వాద్రాకు చెందిన మెసర్స్ స్కై లైట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతో పాటు ఇతర ఆస్తులను ఈడీ ఇప్పటికే అటాచ్ చేసింది. వాటి మొత్తం విలువ రూ. 37.64 కోట్లుగా పేర్కొంది. ఈ కేసుకు మూలం 2008లో గురుగ్రామ్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్. మెసర్స్ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి వాద్రా కంపెనీ తప్పుడు ధ్రువపత్రాలతో రూ. 7.5 కోట్లకు భూమిని కొనుగోలు చేసిందని పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత 2012లో, అదే భూమిని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్‌కు రూ. 58 కోట్లకు విక్రయించడం తీవ్ర వివాదానికి దారితీసింది. అప్పట్లో హర్యానాలో ల్యాండ్ కన్సాలిడేషన్ డైరెక్టర్ జనరల్‌గా ఉన్న అశోక్ ఖేమ్కా, రాష్ట్ర నిబంధనలను ఉల్లంఘించారని పేర్కొంటూ ఈ భూమి మ్యుటేషన్‌ను రద్దు చేశారు. ఆయన నిర్ణయం అప్పట్లో పెద్ద రాజకీయ దుమారాన్ని రేపింది. అప్పటి నుంచి ఈ భూ ఒప్పందంపై న్యాయపరమైన, పరిపాలనపరమైన దర్యాప్తు కొనసాగుతోంది. తాజా పరిణామంతో ఈ కేసు మళ్లీ వార్తల్లోకి ఎక్కింది.

# ఇలాగే కొనసాగితే.. హిమాచల్ కనుమరుగయ్యే ప్రమాదం ఉంది

**సుప్రీంకోర్టు తీవ్ర హెచ్చరిక**

**హిమాచల్‌లో నెలకొన్న పర్యావరణ సంక్షోభంపై సుప్రీంకోర్టు ఆందోళన**

**జాగ్రత్తలు తీసుకోకపోతే రాష్ట్రం కనుమరుగయ్యే ప్రమాదం ఉందంటూ వ్యాఖ్య**

**ఈ రుతుపవనాలతో రూ.1500 కోట్ల భారీ నష్టం**

**వరదలు, కొండచరియలు విరిగిపడటంతో 88 మంది మృతి**

**అడ్డూఅదుపూ లేని పట్టణీకరణే కారణమంటున్న నిపుణులు**

హిమాచల్ ప్రదేశ్‌లో నెలకొన్న పర్యావరణ సంక్షోభంపై భారత అతు న్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వాతావరణ మార్పులను అరికట్టడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి తక్షణమే కఠిన చర్యలు చేపట్టకపోతే, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం కనుమరుగయ్యే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. రాష్ట్రంలో జరుగుతున్న పర్యావరణ విధ్వంసంపై ఇటీవల విచారణ సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ రుతుపవన కాలంలో హిమాచల్ ప్రదేశ్ ప్రకృతి ప్రకోపానికి తీవ్రంగా నష్టపోయింది. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండ చరియలు విరిగిపడటంతో హిమాలయ ప్రాంతం అతలాకుతల మవుతోంది. ఈ విపత్తుల కారణంగా ఇప్పటివరకు రాష్ట్రంలో సుమా రు 88 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 35 మంది గల్లం తయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 1,300కు పైగా ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ ప్రకృతి వైపరీత్యాల వల్ల రాష్ట్రానికి దాదాపు రూ.1500 కోట్ల మేర ఆర్థిక నష్టం వాటిల్లినట్లు అంచనా. రోడ్లు, విద్యుత్ లైన్లు వంటి కీలక మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. హిమాచల్‌లో విపత్తుల తీవ్రత పెరగడానికి మానవ తప్పిదాలే ప్రధాన కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా అడ్డూఅదుపూ లేని పట్టణీకరణ, విచక్షణారహితంగా అడవుల నరికివేత, పటిష్ఠమైన ప్రణాళికలు లేకుండా చేపడుతున్న నిర్మాణాల వల్లే పర్యావరణ సమతుల్యత దెబ్బతిని, విపత్తుల ప్రభావం అధికమవుతోందని వారు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాతావరణ మార్పులకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని, సుస్థిర అభివృద్ధి ప్రణాళికలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఇప్పటికైనా మేల్కొని సరైన చర్యలు తీసుకోకపోతే హిమాచల్ ప్రదేశ్ పర్యావరణ స్థిరత్వానికే కాకుండా, అక్కడి ప్రజల భద్రత, జీవనోపాధికి కూడా ముప్పు తప్పదని హెచ్చరించింది.


# ట్రంప్ చెంప చెళ్లమనిపించిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్

**డెడ్ ఎకానమీ అంటూ చేసిన ప్రకటపై ఏఐ దిమ్మతిరిగే సమాధనం**

**భారత్ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తోందని జవాబు**

న్యూయార్క్,

ప్రస్తుత సాంకేతిక యుగంలో ఓపెన్ ఏఐ, చాట్‌జీపీటీ– వంటి వాటికి ప్రత్యేక ఆదరణ ఉంది. ఎలాంటి ప్రశ్నలకైనా ఈ కృత్రిమ మేధస్సు ప్లాట్‌ఫామ్‌లు సమాధానం చెబుతున్నాయి. తాజాగా ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలపై ఇవి నిర్మొహమాటంగా ట్రంప్ చెంప ఛెల్లుమనేలా సమాధానం ఇచ్చాయి. భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇదే ప్రశ్నను పలు ఏఐ ప్లాట్‌ఫామ్‌లను అడగ్గా.. అవి చెప్పిన సమాధానాలు ట్రంప్ మూర్ఖత్వాన్ని తెలియచేశాయి. భారత్‌ది డెడ్ ఎకానమీయా? అని ఐదు ప్రధాన అమెరికన్ ఏఐ ప్లాట్‌ఫామ్‌లను ప్రశ్నించగా.. వాటి సమాధానాలు ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా ఉన్నాయి. భారత ఆర్థికవ్యవస్థ పతనం కాలేదు. అది డైనమిక్. ఎంతో ప్రతిష్ఠాత్మకమైనది' అని చాట్‌జీపీటీ పేర్కొంది. భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని గ్రోక్ వెల్లడించింది. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా వృద్ధి చెందుతుంది' –జెమిని తెలిపింది. ఇక, మెటా ఏఐ, కోపైలట్ లు కూడా ఇలాంటి సమాధానాలే ఇచ్చాయి. రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తుందనే కారణంతో భారత్‌పై 25శాతం సుంకం, పెనాల్టీలు విధిస్తున్నట్లు– ట్రంప్ ప్రకటించారు. దీన్ని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మన ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. రష్యా, భారత్.. వాటి డెడ్ ఎకానమిలను మరింత దిగజార్చుకునే అవకాశముందన్నారు. వారు ఎలాంటి వాణిజ్య సంబంధాలు కుదుర్చుకున్నా పట్టించుకోనన్నారు. ఈ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ మాటలను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సమర్థించారు. ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ఆ విషయాన్ని ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. దేశ ఆర్థిక, రక్షణ, విదేశాంగ విధానాన్ని భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం నాశనం చేసిందని ఆరోపించారు. అయితే, రాహుల్ వ్యాఖ్యలను సొంత పార్టీ నేతలు సైతం తప్పుబట్టడం గమనార్హం. ఈ క్రమంలో ఏఐ సమాధానాలు ట్రంప్‌కు, రాహుల్‌కు చెంపపెట్టులాంటివే.



# నాకు తక్కువ శిక్ష వేయండి: న్యాయమూర్తి ఎదుట బోరున ఏడ్చేసిన ప్రజ్వల్ రేవణ్ణ

**అత్యాచారం కేసులో ప్రజ్వల్‌ను దోషిగా తేల్చిన కోర్టు**

**ప్రజ్వల్ మొబైల్‌లో 2000కు పైగా వీడియోలు గుర్తించిన పోలీసులు**

**కేసు విచారణ సమయంలో 14 నెలలుగా జైల్లో ప్రజ్వల్**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

తనకు తక్కువ శిక్ష విధించాలని న్యాయమూర్తిని మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ అభ్యర్థించారు. న్యాయమూర్తిని వేడుకుంటున్న సమ యంలో బోరున విలపించాడు. నిన్న ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించిన వెంటనే కూడా మాజీ ఎంపీ కన్నీరుమున్నీరయ్యాడు. ఇంట్లో పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో ప్రజ్వల్ రేవణ్ణను న్యాయస్థానం దోషిగా నిర్ధారి ంచింది. మరికాసేపట్లో ఆయనకు శిక్ష ఖరారు చేయనుంది. కేఆర్ నగర్‌కు చెందిన ఒక మహిళ 2024 ఏప్రిల్ 28న హొళెనరసీపుర పోలీస్ స్టేషన్‌లో అత్యాచారం జరిగిందంటూ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మరికొన్ని అత్యాచార కేసులు ప్రజ్వల్‌పై నమోదయ్యాయి. ఈ కేసు విచారణ జరుగుతున్న క్రమంలో ఆయన 14 నెలలుగా జైలులో విచారణ ఖైదీగా ఉన్నారు. ప్రజ్వల్ మొబైల్ ఫోన్‌లో 2000కు పైగా వీడియోలను పోలీసులు గుర్తించారు. ఈ వీడియోలను ప్రజ్వల్ స్వయంగా రికార్డు చేసినట్లు నిర్ధారించారు. గత లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత అత్యాచార ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఫలితాలు వెలువడే సమయానికి ప్రజ్వల్ విదేశాలకు పారిపోగా, కుటుంబ సభ్యుల సూచనతో ఆయన పోలీసుల ఎదుట లొంగిపోయారు.

# త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్

**భారత్ ఎకానమీ 'డెడ్' అన్న ట్రంప్..**

**గట్టిగా బదులిచ్చిన ప్రధాని మోదీ**

**ట్రంప్ విమర్శలకు మోదీ కౌంటర్**

**2028 నాటికి మూడో స్థానం**

**ఖాయమంటున్న మోర్గాన్ స్టాన్లీ నివేదిక**

**ప్రగతి ఫలాలు నిరుపేదలకూ అందుతున్నాయని మోదీ వ్యాఖ్య**

**ప్రపంచ వృద్ధిలో 16 శాతానికి పైగా**

**వాటా భారత్‌దేనని స్పష్టీకరణ**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమీ) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచం లోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, వి మర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడి యాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడు తూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. "భారత్ సాధిస్తున్న వృద్ధి, ప్రగతి ఫలాలు దేశంలోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాలకు సైతం అందుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దీనికి నిదర్శనం" అని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు కూడా బలం చేకూరుస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోర్గాన్ స్టాన్లీ 2025లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అంచనా వేసింది. గతంలో ఘనా వంటి దేశాల్లో పర్యటించినప్పుడు కూడా మోదీ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా దాదాపు 16 శాతంగా ఉందని, స్టార్టప్ వ్యవస్థలో ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచిందని ఆయన గుర్తుచేశారు. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) వంటి డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చాయని వివరించారు. ఆత్మనిర్భర్ భారత్, దేశీయ తయారీకి ప్రోత్సాహకాలు, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతం వంటి ప్రభుత్వ విధానాలు ఈ ఆర్థిక ప్రగతికి పునాదులు వేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాలను అధిగమించి భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో ట్రంప్ వంటి విమర్శకులకు ప్రధాని మోదీ గణాంకాలతోనే సమాధానం ఇచ్చారు.

# పీఎం కిసాన్ నిధుల విడుదల..

**అన్నదాతల ఖాతాల్లో రూ.20,500 కోట్లు జమ**

**20వ విడత నిధులను విడుదల చేసిన ప్రధాని మోదీ**

**దేశవ్యాప్తంగా 9.7 కోట్ల రైతుల ఖాతాల్లోకి రూ.20,500 కోట్లు జమ**

**ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన కార్యక్రమంలో నిధుల విడుదల**

**రైతులకు పెట్టుబడి సాయం అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం**

దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులకు ప్రధాని నరేంద్ర మోదీ శుభవార్త అందించారు. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' పథకంలో భాగంగా 20వ విడత ఆర్థిక సాయాన్ని శనివారం విడుదల చేశారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని, వారణాసిలో జరిగిన ఓ కార్యక్రమంలో బటన్ నొక్కి నిధులను రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఈ విడతలో భాగంగా సుమారు 9.7 కోట్ల మంది అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,500 కోట్లు జమ అయ్యాయి. రైతులకు పంట పెట్టుబడి ఖర్చుల భారాన్ని తగ్గించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఏటా రూ.6,000 చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ఈ మొత్తాన్ని మూడు సమాన వాయిదాల్లో, అంటే ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రూ.2,000 చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. తాజా విడుదలతో అన్నదాతలకు వ్యవసాయ పనుల కోసం కీలకమైన పెట్టుబడి సాయం అందినట్లయింది. ఈ పథకం కింద 19వ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో విడుదల చేసింది. ఆ సమయంలో బీహార్‌లోని భాగల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో దాదాపు 9.8 కోట్ల మంది రైతులకు రూ.22 వేల కోట్లకు పైగా సాయాన్ని అందించింది. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 19 విడతల్లో సుమారు 11 కోట్ల మంది రైతులకు రూ.3.46 లక్షల కోట్లకు పైగా ఆర్థిక చేయూత లభించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

## బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు

## దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి

## తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం

## అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం

## కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్

**న్యూఢిల్లీ,**

మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు– తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు. ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు– గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు




అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల



కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన



ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.


# రైతలకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం

## రైతులు ఆర్థికంగా లబ్ది పొందాలన్నదే నా లక్ష్యం

## వీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' ప్రారంభించిన చంద్రబాబు

**ఒంగోలు,**

రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రైతు రాజుగా మారాలి. ఎన్ని కష్టాలు ఉన్నా.. ప్రజలు సుఖసంతోషాల తో ఉండాలనేది నా ఆకాంక్ష. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ పథకాలతో పేదలను గట్టెక్కించాలన్నదే తన లక్ష్యమని చెప్పారు.







ప్రకాశం జిల్లా దర్శి మండలం తూర్పు వీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన అనంతరం.. పొలాల వద్ద వినూత్నంగా ఏర్పాటు చేసిన వేదికపై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతుల చెప్పిన సమస్యలపై స్పందించిన సీఎం.. వాటిని పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు 'అన్నదాత సుఖీభవ' ద్వారా లబ్ధి పొందనున్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశారు. దీనికి తోడుగా కేంద్రం 'పీఎం కిసాన్' పథకం కింద మొదటి విడతగా రూ.2 వేల చొప్పున రైతులకు సాయం అందిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7 వేలు చొప్పున జమ చేశాయి. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేలు అందించనున్నారు. ఇకపోతే గత ప్రభుత్వం వితంతు పింఛన్లు రద్దు చేసింది. మా ప్రభుత్వం రాగానే వితంతు పింఛన్లు మళ్లీ తీసుకొచ్చాం. లబ్ధిదారులు ఎక్కడుంటే .. అక్కడే పింఛన్ ఇస్తున్నాం. పింఛన్ల కోసం ఏడాదికి తెలంగాణ రూ.8వేల కోట్లు– ఖర్చు చేస్తుంటే.. ఏపీ రూ.32వేల కోట్లు– వెచ్చిస్తోంది. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. దీంతో దాదాపు రూ.2.62 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందుతారని సీఎం వివరించారు. ఎన్నికల ముందు అరాచక, దుర్మార్గపు పాలన నడిచింది. 2019లో చేసిన తప్పిదం వల్ల ప్రజల భవిష్యత్ అంధకారంలోకి వెళ్లింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు– చీలకూడదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మంచి ఉద్దేశంతో ముందుకొచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా జాతీయ పార్టీ భాజపాతో పొత్తు పెట్టుకున్నాం అనిచంద్రబాబు ఇవరించారు. ప్రజలకు హాని జరగకుండా ఉగ్రవాదులను మట్టుబెట్టాం. అభివృద్ధి



చేయడం తెలిసిన పార్టీ తెదేపా అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై పాలన సాగిస్తున్నామని అన్నారు. కేంద్రంలో భాజపా నాలుగోసారి కూడా అధికారం లోకి వస్తుందని, మోడీ పనితనమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మోడీ హవా పెరుగుతోందన్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మోడీ స్వదేశీ వస్తు నినాదం







## ఇతర దేశాలపై ఆధారపకుండా సాగాలి

## ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో

## సంచలన వ్యాఖ్యలు

**వారణాసి,**

భారత్ కూడా అతి త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారనుందని ప్రధాని మోడీ మరోమారు ఉద్ఘాటించారు. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోదీ తెలిపారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై భారత ప్రధాని నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితిన నెలకొంది. అన్ని దేశాలు తమ తమ సొంత ప్రయోజనాలపైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి 'స్వదేశీ' ఉత్పత్తుల విప్లవానికి నడుంకట్టాలి. కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఇటీవల భారత్–రష్యా బంధంపై ట్రంప్ స్పందిస్తూ.. ఇద్దరూ వారి మృత ఆర్థిక వ్యవస్థలను దిగజార్చు కోనీయండని, కలిసి మునగనీయండని విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. అంతకుముందు న్యూఢిల్లీపై 25శాతం సుంకాలు విధించిన అగ్రరాజ్యాధినేత.. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తే అదనంగా పెనాల్టీలు ఉంటాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే మోదీ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# దౌత్యమంటే మోదీ ఒక్కరే కాదు!

ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రదాడి యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆ సమయంలో దేశమంతా ఏకతాటిపైకి వచ్చింది. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఒకే గొంతుకై అమరవీరుల కుటుంబాలకు సంఘీభావం ప్రకటించడం, దేశ సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులకు మద్దతుగా నిలవడం మన దేశ స్ఫూర్తిని చాటిచెప్పింది. వెనువెంటనే కేంద్రంలోని మోదీ సర్కారు ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టడంతో ఇక పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం పీచమణచడం ఖాయమని అంతా సంబురపడ్డారు. కానీ, నాలుగు రోజులు గడిచాయో లేదో 'యుద్ధం ముగిసింది' అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పిడుగు లాంటి వార్త చెప్పారు. యుద్ధం జరిగినన్ని రోజులు భారత్‌దే పైచెయ్యిగా ఉన్నప్పటికీ, ఇలా ఆకస్మాత్తుగా వెనుకడుగు వేయడాన్ని ఏ ఒక్కరూ జీర్ణించుకోలేకపోయారు. రెండు దేశాలు యుద్ధం చేస్తున్నప్పుడు అమెరికా లాంటి అగ్రరాజ్యం కలగజేసుకొని పోరును ఆపడం సబబేనని నేను కూడా మొదట భావించాను. మనది శాంతికాముక దేశం కదా! దేశ ప్రజలు కూడా ఆ తర్వాత కాల్పుల విరమణను స్వాగతించారు. కానీ, 'యుద్ధాన్ని ఆపకపోతే వాణిజ్యం సంబంధాలను తెంచుకుంటానని చెప్పడంతోనే పాక్, భారత్‌లు దారికొచ్చాయి' అని రెండు రోజుల తర్వాత ట్రంప్ చేసిన మరో ట్వీట్‌ను చూసి నిశ్చేష్టుడినయ్యాను. 'స్టాప్ వార్ నో ట్రేడ్' అని చెప్పి రెండు దేశాల మధ్య అణుయుద్ధాన్ని ఆపానని ట్రంప్ చెప్పడం బాధాకరం. అందుకు బదులుగా 'స్టాప్ వార్ నో టెర్రర్' అని చెప్పి యుద్ధాన్ని ఆపితే మన దేశానికే కాదు, యావత్ ప్రపంచానికి మంచి సందేశం ఇచ్చినట్టు ఉండేదని నాతోపాటు యావత్ భారత్ ఆనాడు భావించింది. దేశ సరిహద్దులో జరిగిన పోరులో గెలిచిన భారత్.. ఈ విషయంలో ఓడిపోవడానికి మోదీ సర్కారు దౌత్యపరమైన వైఫల్యమే ప్రధాన కారణం. ఇంగ్లండ్–భారత్ మధ్య జరుగుతున్న టెస్టు సిరీస్‌ను మనమంతా ఎంతో ఆసక్తిగా చూస్తున్నాం. నాలుగో టెస్టును అందరూ చూసే ఉంటారు. ఆ టెస్టు మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ భారీ లీడ్ తీసుకున్నది. భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. సున్నా పరుగులకే కీలకమైన రెండు వికెట్లు కోల్పోయింది. కానీ, పట్టు వదలని భారత బ్యాటర్లు క్రీజులో నిలిచి ఇంగ్లండ్ స్కోరును దాటేశారు. ఇంగ్లండ్ కెప్టెన్ డ్రాకు అంగీకరించినా భారత బ్యాటర్లు ససేమిరా అన్నారు. జడేజా, వాషింగ్టన్ సుందర్ సెంచరీలు చేశారు. మరో రోజు ఉండి ఉంటే భారత్ గెలిచేదే. అయితే, ఈ మ్యాచ్ గెలిపించేందుకు భారత కెప్టెన్‌కు సమయం లేకుండాపోయింది. కానీ, పాక్‌తో పోరులో గెలిచేందుకు మన ప్రధాని మోదీ వద్ద ఎంతో సమయం ఉండే. అయినా అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గి ఆయన ఈ పోరు నుంచి తప్పుకొన్నారు. రెండు దేశాల మధ్య యుద్ధాన్ని ఎవరో ఒకరు మధ్యవర్తిత్వం వహించి ఆపడం తప్పు కాకపోవచ్చు. కానీ, ట్రంప్ చేసింది వేరు. ఆయన మన సార్వభౌమాధికారంలో జోక్యం చేసుకున్నారు. మన దేశం తరఫున ఆయన నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు, యుద్ధాన్ని తానే ఆపానని పదేపదే ప్రకటించారు. అయినా ప్రధాని మోదీ ఆయన వ్యాఖ్యలను ఖండించలేదు. మన దేశ సార్వభౌమాధికారం దృష్ట్యా ఇది ఏ మాత్రం సముచితం కాదు. పాకిస్థాన్ ఒక విఫల దేశం. వారి రాజకీయ, మిలటరీ నాయకత్వాలు రెండూ అవినీతిమయమే. తమ దేశ ప్రజల అభ్యున్నతి కోసం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలనే ఉద్దేశం, ఆసక్తి కూడా వారికి లేవు. వారిని ఎప్పుడు పేదరికంలోనే ఉంచాలన్నది అక్కడి పాలకుల భావన. వారి ఆర్థిక, మౌలిక వసతుల గణాంకాలను చూస్తే ఈ విషయం మనకు అవగతమవుతుంది. సింధూ జలాలను నిలిపివేయడమనేది అక్కడి నాయకత్వాన్ని పెద్దగా ప్రభావితం చేయకపోవచ్చు. కాబట్టి, మన దేశాన్ని ఇబ్బంది పెట్టడానికి కశ్మీర్‌ను అడ్డుపెట్టుకొని పాకిస్థాన్ మొదటినుంచి రాజకీయాలు చేస్తున్నది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాక్‌కు సింధూ జలాలను నిలిపివేసినట్టు కేంద్ర ప్రభుత్వం గొప్పగా చెప్తున్నది. కానీ, కశ్మీర్‌లో మౌలిక వసతుల కల్పన, దాని అభివృద్ధి పట్ల కేంద్రంలోని అన్ని ప్రభుత్వాలు ఎంతో కొంత కృషి చేశాయి. ప్రధానంగా ఎకనామిక్, ఫైనాన్షియల్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కనెక్ట్ జరిగాయి. కానీ, ఎమోషనల్ కనెక్ట్ ఆశించినంతగా జరగలేదు. ఈ మౌలిక సదుపాయాల కారణంగా దేశంలోని నలుమూలల నుంచి వేలాది మంది పర్యాటకులు కశ్మీర్‌ను సందర్శిస్తున్నారు. అది సంతోషమే. కానీ, కశ్మీర్ నుంచి ఎంత మంది బయటకు వస్తున్నారు? ఉన్నత చదువుల కోసం గాని, ఉద్యోగ అవకాశాల కోసం గాని, వ్యాపార సంబంధాల కోసం గాని ఎంత మంది బయటకు వస్తున్నారు? తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎంతమంది భావిస్తున్నారు? అంటే సమాధానం చెప్పడం కష్టం. కశ్మీర్ పండిట్లకు వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం మంచిదే. అలాగే మిగతా వర్గాలకూ ఇదే విధంగా అవకాశం కల్పిస్తే కశ్మీరీలు దేశంలోని ఇతర ప్రజలతో మమేకమవుతారు. కశ్మీర్‌ను ప్రగతిపథంలోకి నడిపిస్తే స్థానికుల్లో తమ ప్రాంతం పట్ల ఆ భావన కలుగుతుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కేంద్రానికి తెలంగాణ రాష్ట్రం 100 రూపాయలు పన్నులుగా కడితే, 40 రూపాయలు మాత్రమే తిరిగి వస్తున్నాయి. మిగిలిన 60 రూపాయలను కశ్మీర్ లాంటి సమస్యాత్మక ప్రాంతాల్లో లా అండ్ ఆర్డర్‌ను నియంత్రించేందుకు కేంద్రం మళ్లిస్తున్నది. అదే ఆ ప్రాంతంలో మౌలిక వసతులను పెంచితే, ఒక ఫార్ములా ప్రకారం ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే, అక్కడి వారిలో 'ఇది మన ప్రాంతం' అనే భావన పెంపొందుతుంది. ఆ ప్రాంతంలో దేశ భక్తి పెరుగుతుంది. అప్పుడు శాంతిభద్రతల కోసం ఇంత భారీగా ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదు. 2014లో స్వరాష్ట్రంగా ఏర్పడినప్పుడు తెలంగాణ కూడా వెనుకబడిన ప్రాంతమే. కరువుతో అల్లాడుతున్నది. నిరుద్యోగం తాండవిస్తున్నది. కరెంటు లేదు. పరిశ్రమలు లేవు. వ్యవసాయ రంగం కుంటుపడింది. రైతుల ఆత్మహత్యలు. ఏ రంగంలో చూసినా మౌలిక సదుపాయాలే లేవు. కశ్మీర్ లాగానే నిరుద్యోగ యువకులు ఇక్కడి తీవ్రవాదం వైపు ఆకర్షితులయ్యారు. తీవ్రవాద సమస్య ఎక్కువైంది. తొలి ముఖ్యమంత్రిగా పాలనా పగ్గాలు చేపట్టిన కేసీఆర్‌కు సమస్యలే స్వాగతం పలికాయి. అలాంటి దుర్భర పరిస్థితుల్లోనూ ఒక విజన్, ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లిన కేసీఆర్.. తెలంగాణ రూపురేఖలను సమూలంగా మార్చేశారు. ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టి తొమ్మిదిన్నరేండ్లలోనే కొత్త రాష్ట్రాన్ని దేశ పటంలో సగర్వంగా నిలిపారు. 'కేసీఆర్ ఫార్ములా'తోనే ఈ అద్భుతం సాధ్యమైంది. ఎన్నో అత్యద్భుతాలను ఆవిష్కరించిన కేసీఆర్ ఫార్ములాను జమ్మూకశ్మీర్‌లోనూ అమలు చేయాల్సిన అవసరం ఉన్నది. మీకు ఒకవేళ 'కేసీఆర్ ఫార్ములా' అని పిలవడం ఇష్టం లేకపోతే, 'తెలంగాణ ఫార్ములా' అని పిలవండి. అందుకు ఏ మాత్రం అభ్యంతరం లేదు. కేసీఆర్ ఫార్ములా మూలంగా కశ్మీర్ ప్రగతిపథంలో దూసుకెళ్లి, తద్వారా ఉగ్రవాద సమస్య సమసిపోయి, ఆ ప్రాంతంలో సరిహద్దు భద్రత కోసం ఖర్చు చేసే భారీ నిధులతో ఈ దేశం అభివృద్ధి చెందితే చాలు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటించింది. అయితే, ఆపరేషన్ సిందూర్ సమయంలో మన మిలటరీకి సంబంధించి పలు లోపాలు బయటపడ్డాయి. ఈ నేపథ్యంలో దేశ శ్రేయస్సు దృష్ట్యా ఎక్కడా, ఏ లోటు లేకుండా సైన్యాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది. అందుకు అవసరమైన నిధులను యుద్ధప్రాతిపదికన సమకూర్చాలి. పరిశోధన వసతులను అందుబాటులోకి తేవాలి. ఈ కార్యక్రమాన్ని ఏదో గా కాకుండా ఒక మిషన్ మోడ్‌లో చేపట్టాలి. యుద్ధ సమయంలో మన దేశం దౌత్యపరంగా చేసిన ప్రయత్నాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. అందుకే, సాధారణ దౌత్యంతో పాటు పార్లమెంటరీ దౌత్య చానల్‌ను కూడా యాక్టివేట్ చేయాలి. సాధారణ దౌత్యానికి కొన్ని పరిమితులు ఉంటాయి. దౌత్యవేత్తలు వారి అధికార పరిధికి లోబడి పని చేయాల్సి ఉంటుంది. కానీ, పార్లమెంటరీ దౌత్యం అందుకు భిన్నంగా ఉంటుంది. వారికి విస్తృతమైన పరిధి ఉంటుంది. వారి అవగాహన, ఆలోచనా ధోరణి వేరుగా ఉంటుంది. వివిధ దేశాల్లో అనేక వర్గాలతో చర్చించే, సమావేశమయ్యే అవకాశాలు వారికి ఉంటాయి. విదేశాల్లో ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ సమావేశాలు తరచుగా జరుగుతుంటాయి. అలాంటి సమావేశాలను మన దేశంలోనూ నిర్వహించాలి. తద్వారా మన అభిప్రాయాలను ఇతర దేశాలకు చెప్పే అవకాశం ఏర్పడుతుంది. ఇటీవల బ్రిక్స్, క్వాడ్, యూఎన్‌వో సహా వివిధ వేదికలపై ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి ప్రధాని మోదీ పలు తీర్మానాలు చేయించారు. అయితే, ఆయా దేశాలు లే దా సంస్థలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తీర్మా నం చేశాయే గానీ, పాక్ ప్రోత్సహిస్తున్న ఉగ్రవాదంపై మిన్నకుండిపోయాయి. గత దశాబ్ద కాలంగా దేశంలో ఏర్పడిన వాతావరణం, పాలకులు చేస్తున్న ప్రకటనలు, మీడియాలో జరుగుతున్న ప్రచారం కారణంగా అమెరికా, యూరప్ లాంటి దేశాలు దీన్ని హిందూ వర్సెస్ ముస్లిం దేశాల మధ్య పోరుగా భావించాయి. వాస్తవానికి 'సెక్యులర్ స్టేట్ వర్సెస్ టెర్రర్ స్టేట్'గా ఈ పోరును ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాల్సింది.

# అంపైర్ ధర్మసేనపై టీమ్ఇండియా ఫ్యాన్స్ ఆగ్రహం

ఓవెల్ వేదికగా ఇంగ్లాండ్, భారత్ ఐదో టెస్టు జరుగుతోంది. టాస్ ఓడి టీమ్ఇండియా బ్యాటింగ్‌కు దిగగా.. 23 ఓవర్ల వద్ద వర్షం అంతరాయం కలిగించింది. దీంతో మ్యాచ్‌ను కొద్దిసేపు ఆపేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సమయానికి భారత్ స్కోరు 72/2 గా ఉండగా.. క్రీజులో సాయి సుదర్శన్ (25లి), శుభ్‌మన్ గిల్ (15లి) ఉన్నారు. అయితే ఈ మ్యాచ్‌లో జరిగిన ఓ సంఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్రంగా విమర్శలు గుప్పిస్తుంది. ఆన్‌ఫీల్డ్ అంపైర్లలో ఒకరైన కుమార్ ధర్మసేనపై టీమ్ఇండియా ఫ్యాన్స్ ఇప్పుడు నెట్టింట దుమ్మెత్తిపోస్తున్నారు. ఇంగ్లాండ్ అడగబోతున్న రివ్యూకి ఆ అంపైర్ ముందే సైగలు చేయడమే దానికి ప్రధాన కారణం. ఇంగ్లాండ్ బౌలర్ జోష్ టంగ్ వేసిన 13వ ఓవర్‌లో రెండో బంతిని సాయి సుదర్శన్ ఆడాడు. ఇన్‌స్వింగ్ యార్కర్‌గా వచ్చిన ఈ బంతిని డిఫెండ్ చేసుకోబోయి టీమ్ఇండియా బ్యాటర్ సాయి సుదర్శన్ కింద పడిపోయాడు. అయితే అప్పటికే ఆ బంతి బ్యాటును తాకింది. దాన్ని గమనించని బౌలర్, ఇతర ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. అయితే అదే సమయంలో అంపైర్ గా వ్యవహరిస్తున్న కుమార్ ధర్మసేన.. 15 సెకన్ల రివ్యూ సమయం అవ్వకముందే ఇంగ్లాండ్ ఆటగాళ్లకు సైగలు చేస్తూ హింట్ ఇచ్చాడు. ఆ బంతి ఇన్‌సైడ్ ఎడ్జ్ తాకిందని చేతి వేళ్లతో బౌలర్ జోష్ టంగ్‌కు సిగ్నల్ ఇచ్చాడు. దీంతో ఇంగ్లాండ్ జట్టు ఆ బంతికి రివ్యూకు వెళ్లలేదు. ఒకవేళ ఆ బంతికి ఇంగ్లాండ్ ఆటగాళ్లు రివ్యూ కోరితే వాళ్లకు ఓ రివ్యూ పోయేది. అయితే ఈ క్రమంలో ఇంగ్లాండ్ రివ్యూ కోల్పోకుండా అంపైర్ కాపాడడని నెటిజన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అయ్యింది.

# టెస్టు ఫార్మాట్‌లో రాణించిన కరుణ్ నాయర్

భారత క్రికెట్‌లో ఒకప్పుడు తారాజువ్వలా దూసుకొచ్చి అంతలోనే తెరమరుగైన క్రికెటర్ కరుణ్ నాయర్ సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టెస్టు ఫార్మాట్?లో సత్తా చాటాడు. ఓవల్ మైదానం వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భాగంగా చివరి మ్యాచ్‌లో 52 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన నాయర్, భారత్‌కు దన్నుగా నిలిచాడు. దాదాపు దశాబ్దం క్రితం ఇంగ్లండ్‌పై చేసిన అజేయ ట్రిపుల్ సెంచరీ తర్వాత, టెస్టుల్లో అతని మొదటి 50ం స్కోరు ఇదే కావడం విశేషం. అంటే సరిగ్గా 3,148 రోజుల నిరీక్షణ తర్వాత కరుణ్ నాయర్ యాభైకి పైగా పరుగులు చేయడం ఇప్పుడే కావడం గమనార్హం. ఈ సిరీస్‌లోని మొదటి మూడు టెస్టుల్లో కరుణ్ ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉంది. మొదటి టెస్టులో ఓ ఇన్నింగ్స్?లో ఏకంగా డకౌట్ అయ్యాడు, మరో ఇన్నింగ్స్ లో 20 పరుగులు చేశాడు. రెండో టెస్టులో 31, 26 పరుగులు చేశాడు. మూడో టెస్టులో 40 పరుగులు చేసి కొంత ఆశలు రేపినప్పటికీ, తర్వాతి ఇన్నింగ్స్‌లో 14 పరుగులకే పరిమితమయ్యాడు. దీంతో నాలుగో టెస్టుకు అతన్ని జట్టు నుంచి తప్పించారు. అయితే, చివరిదైన ఐదో టెస్టుకు మళ్లీ అతనికి అవకాశం దక్కింది, ఈసారి అతను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అద్భుతమైన హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. మామూలు పరిస్థితుల్లో ఆడితే కరుణ్ నాయర్ అర్ధ సెంచరీకి ఇంత ప్రాముఖ్యం లభించేది కాదు. ఓవల్ పిచ్ పచ్చగా, బౌలర్లకు అనుకూలంగా ఉన్న పరిస్థితుల్లో, పైగా మబ్బులు కమ్మేసిన వాతావరణంలో బ్యాటింగ్ చేయడం భారత బ్యాట్స్‌మెన్‌లకు సవాలుగా మారింది. భారత జట్టు 83/3 తో కష్టాల్లో ఉన్నప్పుడు కరుణ్ నాయర్ క్రీజులోకి వచ్చాడు. తన అనుభవాన్ని రంగరించి బ్యాటింగ్ చేస్తూ 98 బంతుల్లో 52 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 7 బౌండరీలు ఉన్నాయి. జట్టు స్కోరు 200 దాటడంలో, వాషింగ్టన్ సుందర్‌తో కలిసి 51 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడంలో నాయర్ కీలక పాత్ర పోషించాడు. పిచ్ కఠినంగా ఉండటం, ఒకవైపు వికెట్లు పడిపోతున్న సమయంలో ఇంగ్లాండ్ బౌలర్లకు ఎదొరొడ్డి 52 పరుగులతో అజేయంగా నిలవడంతో మొదటి రోజు ఆటలో కరుణ్ ప్రత్యేకంగా నిలిచాడు. 2016 డిసెంబర్ 19న చెన్నైలో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో కరుణ్ నాయర్ అద్భుతమైన అజేయ 303 పరుగులు చేశాడు. అది అతని టెస్టు కెరీర్‌లో కేవలం మూడో టెస్టు మాత్రమే. ఆ ఇన్నింగ్స్‌లో 32 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో భారత బ్యాట్స్‌మెన్‌గా నాయర్ చరిత్ర సృష్టించాడు. ఆ సమయంలో కరుణ్ నాయర్?పై టీమిండియా ఎన్నో ఆశలు పెట్టుకున్నా ఆ స్థాయిలో మళ్లీ ప్రదర్శన చేయలేకపోయాడు. తర్వాత అతని ఫామ్ కూడా పడిపోయింది. జట్టులో అతనికి చాలాసార్లు అవకాశం ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. దీంతో అతను జట్టు నుంచి దూరమయ్యాడు. ఆ తర్వాత సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు భారత టెస్టు జట్టుకు దూరమయ్యాడు. జాతీయ జట్టుకు దూరమైనప్పటికీ, కరుణ్ నాయర్ దేశీయ క్రికెట్‌లో నిలకడగా రాణించాడు. 2023–24 దేశీయ సీజన్‌కు ముందు కర్ణాటక నుంచి విదర్భకు మారిన తర్వాత అతని కెరీర్ కాస్త గాడినపడింది. 2023–24 సీజన్‌లో అతను 10



మ్యాచ్‌లలో 690 పరుగులు చేశాడు. ఆ తర్వాత 2024–25 రంజీ ట్రోఫీలో మరింత మెరుగ్గా రాణించి 9 మ్యాచ్‌లలో 863 పరుగులు సాధించాడు. రంజీ ఫైనల్‌లో కేరళపై సెంచరీ చేసి విదర్భకు మూడో రంజీ ట్రోఫీ అందించడంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో దాదాపు ఎనిమిది సంవత్సరాల తర్వాత కరుణ్ నాయర్‌కు ప్రస్తు ఇంగ్లాండ్ టూర్?లో చోటు దక్కింది. 33 ఏళ్ల కరుణ్ నాయర్ ఇప్పటివరకు భారత జట్టు తరపున 9 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు (ఓవల్ టెస్ట్‌ను మినహాయించి). ఈ 9 టెస్టుల్లో 13 ఇన్నింగ్స్‌లలో అతను 505 పరుగులు చేశాడు, ఇందులో ఒక ట్రిపుల్ సెంచరీ ఉంది. అతని టెస్ట్ కెరీర్ సగటు సుమారు 38.84. టెస్ట్ క్రికెట్‌తో పాటు, కరుణ్ భారత్ తరపున 2 వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు కూడా ఆడాడు. ఇందులో 46 పరుగులు సాధించాడు. దేశీయ క్రికెట్‌లో కర్ణాటక తరపున అతను అసాధారణ ప్రదర్శన చేశాడు, ముఖ్యంగా రంజీ ట్రోఫీలో స్థిరమైన స్కోరింగ్‌తో తన సత్తా చాటాడు. 8 సంవత్సరాల విరామం తర్వాత, లీడ్స్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌తో అతను భారత టెస్ట్ జట్టులోకి తిరిగి ప్రవేశించాడు.



# 224పరుగులకు ఆలౌటైన టీమిండియా

## అర్ధ సెంచరీతో ఆడుకున్న కరుణ్ నాయర్

## 5/33తో రాణించిన గస్ అట్కిన్సన్ ఫైఫర్

ఇంగ్లాండో తో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో టీమిండియా ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. సవాలు విసిరే ఈ పిచ్ పై శుక్రవారం రెండో రోజు ఆట ప్రారంభమైన కాసేపటికే తొలి ఇన్నింగ్స్ లో 69.4 ఓవర్లలో 224పరుగులకు ఆలౌటైంది. వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్ అర్ధ సెంచరీ (109 బంతుల్లో 57, 8 ఫోర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంగ్లీష్ బౌలర్లలో గస్ అట్కిన్సన్ ఫైఫర్ (5/33)తో సత్తా చాటాడు. ఈ మ్యాచ్ లోనే చోటులో



దక్కించుకున్న కరుణ్.. జట్టులో ఏకైక ఫిఫ్టీతో తన స్థానానికి న్యాయం చేశాడు. మరోవైపు ఈ మ్యాచ్ కు గాయం కారణంగా క్రిస్ వోక్స్ దూరమయ్యాడు. టెయిలెండర్లు త్వరగా ఔటయ్యే బలహీనతను టీమిండియా మరోసారి ప్రదర్శించింది. శుక్రవారం రెండోరోజు ఉదయం 204/6 తో తొలి ఇన్నింగ్స్ ను కొనసాగించిన భారత్ మరో 20 పరుగులు జోడించి మిగతా నాలుగు వికెట్లను కోల్పోయింది. 218 పరుగుల వద్ద కరుణ్ ను జోష్ టంగ్ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ తర్వాత గస్ అట్కిన్సన్ త్వరగా మూడు వికెట్లను తీసి, ఫైఫర్ ను నమోదు చేశాడు. వరుసగా




వాషింగ్టన్ సుందర్ (26), మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ లను డకౌట్ చేశాడు. దీంతో ఓ మాదిరి స్కోరుకే టీమిండియా పరిమితమైంది. ఈ వికెట్ పై 280 పరుగుల యావరేజీ స్కోరు కాగా, టీమిండియా ఆ మార్కును దాటలేక పోయింది. ఇక ఈ మ్యాచ్ లో బౌలింగ్ లైనప్ లో ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగింది. మహ్మద్ సిరాజ్ వరుసగా సిరీస్ లో ఐదో టెస్టు ఆడుతుండగా, ప్రసిధ్, ఆకాశ్ దీప్ రీ ఎంట్రీ ఇచ్చారు. కేవలం ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగుతుండటంతో వీలైనంత త్వరగా వికెట్లను తీయాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో ఇరుజట్లు నాలుగేసి మార్పులతో బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. రిషభ్ పంత్, శార్దూల్ ఠాకూర్, అన్షుల్ కాంబోజ్, జస్ ప్రీత్ బుమ్రా ల స్తానాల్లో ధ్రువ్ జురెల్, కరుణ్ నాయర్, ప్రసిధ్, ఆకాశ్ దీప్ బరిలోకి దిగుతున్నారు. ఇక ఇంగ్లాండ్ జట్టులో కెప్టెన్ బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్, బ్రైడెన్ కార్స్, లియామ్ డాసన్ లు ఈ మ్యాచ్ కు దూరమయ్యారు. వారి స్థానాల్లో జాకబ్ బెతెల్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్, జామీ ఒవర్టన్ లు జట్టులోకి వచ్చారు. ఇక ఐదు టెస్టుల అండర్సన్–టెండూల్కర్ ట్రోఫీలో 2–1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## కరుణ్ నాయర్, ప్రసిద్ధ్ కృష్ణకు ఇదే చివరి అవకాశం!

టీమ్ ఇండియాలో నాలుగు ప్రధాన మార్పులు చోటు చేసుకున్నాయి. గాయపడిన వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇచ్చారు. ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో ప్రసీద్ కృష్ణకు, శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ నాయర్‌కు, అన్షుల్ కాంబోజ్ స్థానంలో ఆకాష్ దీప్‌కు అవకాశం ఇచ్చారు. అయితే ముఖ్యంగా కరుణ్ నాయర్, ప్రసిద్ధ్ కృష్ణకు బహుషా ఇదే చివరి అవకాశం అయ్యే ప్రమాదం ఉంది. ఒక వేళ వాళ్లు ఇందులోనూ రాణిచలేకపోతే.కరుణ్ నాయర్ కు చివరి అవకాశం లభించింది. తొలి మూడు మ్యాచ?ల్లో బాగా రాణించకపోవడంతో కరుణ్ 4వ టెస్ట్ మ్యాచ్ కు దూరమయ్యాడు. ఇప్పుడు శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ ను జట్టులోకి తీసుకున్నారు. కాబట్టి కరుణ్ తన కెరీర్ ను కాపాడుకోవాలంటే డూ ఆర్ డై మ్యాచ్ అయిన ఓవల్ టెస్ట్ మ్యాచ్ లో మెరవాలి.జట్టు పేసర్ జస్ప్రీత్ బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జట్టుకు దూరంగా ఉన్నాడు. అతని స్థానంలో ప్రసీద్ కృష్ణకు ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం కల్పించారు. ప్రసీద్ కూడా ఈ సిరీస్‌లో పెద్దగా రాణించలేదు. అందువల్ల అతన్ని కూడా జట్టు నుండి తొలగించారు. కానీ ఇప్పుడు



ప్రసీద్‌కు చివరి టెస్ట్‌లో చివరి అవకాశం దొరికింది.గాయం కారణంగా టీం ఇండియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ చివరి టెస్ట్‌కు దూరమయ్యాడు. అందువలన ధ్రువ్ జురెల్‌కు అవకాశం లభించింది. ఈ టెస్ట్ సిరీస్‌లో రిషబ్ పంత్ మంచి ఫామ్‌లో ఉన్నాడు, కానీ గాయం కారణంగా అతను జట్టుకు దూరమయ్యాడు. ఇప్పుడు అతనికి జట్టులో స్థానం లభించడంతో ధ్రువ్ జురెల్ బాగా రాణించాల్సి ఉంటుంది.ఈ సిరీస్ మొత్తంలో ఒక్క అవకాశం కూడా దక్కని అతికొద్ది మంది ఆటగాళ్లలో కుల్దీప్ ఒకడు. ఇంగ్లాండ్ జట్టులో ప్రధాన స్పిన్నర్‌గా వచ్చిన కుల్దీప్ బెంచ్ మీద వేచి ఉండటం తప్ప మరేమీ చేయలేకపోయాడు. అతనితో పాటు అభిమన్యు ఈశ్వరన్, అర్ష్‌దీప్ సింగ్ కూడా అవకాశం దక్కకుండా బెంచ్ మీద కూర్చోవాల్సి వచ్చింది. అయితే ఈ మ్యాచ్‌లోనూ రాణించకుంటే కరుణ్ నాయర్ ఇక అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇవ్వాల్సిందే అనే ప్రచారం జరుగుతోంది.



## వరుసగా విఫలమౌతున్న జైస్వాల్

న తొలి ఆస్ట్రేలియా పర్యటనలో యశస్వి జైస్వాల్ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. అలాంటి పరిస్థితిలో, ఇంగ్లాండ్ పర్యటనలో కూడా యువ భారత ఓపెనర్ నుంచి ఇలాంటి ప్రదర్శన ఆశించారు. దీనికి తోడు, జైస్వాల్ కూడా ఇలాంటి ఆరంభాన్ని పొంది మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన సెంచరీ సాధించాడు. కానీ ఆ తర్వాత, అతని ప్రదర్శన ప్రత్యేకంగా ఏం లేదు. ఇప్పుడు, జైస్వాల్ ఓవల్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో కూడా సింగిల్ డిజిట్‌కే అలసిపోయాడు. ఈ విధంగా, ఈ సిరీస్‌లో ఆరోసారి, అతను 50 కంటే తక్కువ స్కోరుకే ఔటయ్యాడు. కానీ, అతను 7వ సారి కూడా అదే విధంగా ఔట్ కావడం జట్టు ఆందోళనలను పెంచింది. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో చివరి మ్యాచ్ జులై 31న ప్రారంభమైంది. ఈ మ్యాచ్ లోనూ టాస్ ఓడిన టీం ఇండియా ముందుగా బ్యాటింగ్ ప్రారంభించింది. కానీ ఈసారి కూడా టీం ఇండియాకు మంచి ఆరంభం లభించలేదు. నాల్గవ



ఓవర్ లో జైస్వాల్ ను గస్ అట్కిన్సన్ ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేసి జట్టుకు తొలి షాక్ ఇచ్చాడు. ఈ ఇన్నింగ్స్ లో జైస్వాల్ మరోసారి టీం ఇండియాకు భారీ ఆరంభం ఇవ్వలేకపోయాడు. ఎందుకంటే, అతను కేవలం 2 పరుగులకే ఔటయ్యాడు.ఈ సిరీస్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జైస్వాల్ సెంచరీ చేశాడు. తర్వాతి మ్యాచ్‌లో కూడా జైస్వాల్ ఇలాంటి ప్రదర్శన చేస్తాడని ఊహించారు. కానీ, తర్వాతి 8 వరుస ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ బ్యాటింగ్‌తో కేవలం 2 అర్ధ సెంచరీలు మాత్రమే చేశాడు. 4 సార్లు సింగిల్ ఫిగర్‌కు అవుట్ అయ్యాడు. వీటిలో, జైస్వాల్ 2 సార్లు తన ఖాతాను కూడా తెరవలేకపోయాడు. మొత్తం మీద,



ఈ సిరీస్‌లో అతని స్కోర్లు వరుసగా 101, 4, 87, 28, 13, 0, 58, 0, 2గా ఉన్నాయి.తక్కువ స్కోరు మాత్రమే కాకుండా, ఈ సిరీస్‌లో జైస్వాల్‌ను ఔట్ చేసిన విధానం కూడా ప్రశ్నలను లేవనెత్తింది. వాస్తవానికి, జైస్వాల్ ఈ సిరీస్‌లోని 9 ఇన్నింగ్స్‌లలోనూ వికెట్ సమర్పించుకున్నాడు. వాటిలో 7 ఇన్నింగ్స్‌లలో అతను అదే లోపానికి బలి అయ్యాడు. నిజానికి, కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అయిన జైస్వాల్, వికెట్ చుట్టూ తిరిగినప్పుడల్లా %హదీఔ% లేదా స్లిప్‌లో క్యాచ్ అయ్యాడు. దీని అర్థం జైస్వాల్ బలహీనత ఇంగ్లాండ్‌లో బాగా తెలిసింది. అందువల్ల, రాబోయే రోజుల్లో ఈ లోపాన్ని సరిదిద్దడం జైస్వాల్‌కు సవాలుగా ఉంటుంది.

## శుభ్‌మన్ గిల్ ఆల్‌టైమ్ రికార్డ్

లండన్ ఓవల్? టెస్టులో టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్?మన్ గిల్ చరిత్ర సృష్టించాడు. ఈ సీజన్?లో తొలి మ్యాచ్ నుంచి ఫుల్ ఫామ్?లో ఉన్న గిల్ తాజాగా ఐదో టెస్టులో 46ఏళ్ల రికార్డును బ్రేక్ చేశాడు. ఐదో టెస్టు తొలి రోజు మ్యాచ్?లో గిల్ లంచ్ బ్రేక్ సమయానికి (15) పరుగులు చేశాడు. దీంతో ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన భారత కెప్టెన్?గా గిల్ రికార్డుల్లోకెక్కాడు. ఈ క్రమంలోనే మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ రికార్డ్ బ్రేక్ చేశాడు. ప్రస్తుతం గిల్ ఈ సిరీస్?లో 743 పరుగులు చేశాడు. గతంలో ఈ లిస్ట్?లో సునీల్ గావస్కర్ 732 పరుగులతో టాప్?లో ఉన్నాడు. 1978-79లో వెస్టిండీస్?పై గావస్కర్ ఈ స్కోర్ సాధించాడు. దీంతో దాదాపు 46ఏళ్లుగా గావస్కర్ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన కెప్టెన్?గా కొనసాగుతూ వచ్చాడు. తాజా సిరీస్?లో గిల్ ఈ రికార్డును బ్రేక్ చేశాడు. కాగా, ఈ సిరీస్?లో గిల్ ఇప్పటికే 743 పరుగులు చేశాడు. 9 ఇన్నింగ్స్?ల్లో 92.88 సగటుతో గిల్ ఈ గణాంకాలు నమోదు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. అలాగే ఈ సిరీస్?లో టాప్ స్కోరర్?గానూ గిల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన టీమ్‌ఇండియా ప్లేయర్లలో గావస్కర్ 774 పరుగులతో టాప్?లో ఉన్నాడు. ఈ మ్యాచ్?లోనే గిల్ ఈ రికార్డు కూడా బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. టెస్టు హిస్టరీలో సింగిల్



సిరీస్?లో ఓ ప్లేయర్ బాదిన అత్యధిక పరుగులు 974. ఆస్ట్రేలియా లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ 1930లో యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్?పై 974 పరుగులు చేశాడు. అలాగే ఈ సిరీస్‌లో బ్రాడ్‌మన్ మొత్తం 4 సెంచరీలు సాధించాడు. గత 95 ఏళ్ల నుంచి టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు నమోదు చేసిన రికార్డ్ బ్రాడ్?మన్ పేరిటే కొనసాగుతూ వస్తోంది. ప్రస్తుత సిరీస్?లో ఈ రికార్డ్ బ్రేక్ చేసేందుకు గిల్?కు ఛాన్స్ ఉంది.ఈ సిరీస్?లో ఇప్పటిదాకా గిల్ 743లి పరుగులు చేశాడు. మరో 231 పరుగులు చేస్తే, గిల్ వరల్డ్ రికార్డ్? బ్రేక్ చేసిన బ్యాటర్ అవుతాడు. ఈ మ్యాచ్?లో ఇంకో రెండు ఇన్నింగ్స్?లు ఆడాల్సి ఉంది. రెండో ఇన్నింగ్స్?ల్లోనూ భారీ ఇన్నింగ్స్ ఆడితేనే గిల్?కు ఆ ఘనత సాధించే ఛాన్స్ ఉంది. మరి గిల్ ఏం చేస్తాడో చూడాలి!ప్రస్తుత సిరీస్?లో గిల్ శతకాల మోత మోగిస్తున్నాడు. ఇటీవల మాంచెస్టర్ వేదికగా



జరిగిన నాలుగో టెస్టు రెండో ఇన్నింగ్స్?లో సెంచరీతో రాణించారు. ఈ సిరీస్?లో గిల్?కు అది నాలుగో శతకం. తొలి టెస్టులో శతకం బాదగా, ఎడ్జ్?బాస్టన్ టెస్టులో (269 పరుగులు, 161 పరుగులు) రెండు సెంచరీలు నమోదు చేశాడు. దీంతో క్రికెట్ ద్వైపాక్షిక టెస్టు సిరీస్?లో అత్యధిక సెంచరీలు బాదిన కెప్టెన్?గా దిగ్గజాలు సునీల్ గావస్కర్, డాన్ బ్రాడ్?మన్ ?మన్ రికార్డును సమం చేశాడు.



# అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి







## దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాం

## అన్నదాత సుఖీభవ పోర్టల్÷-లో ఫిర్యాదులకు అవకాశం

## పథకం ప్రారంభించాక రైతులతో సిఎం చంద్రబాబు ముచ్చట్లు

**ఒంగోలు,**

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము.






మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం- రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ది కలుగుతోందని అన్నారు. పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్‌ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7వేలు జమచేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటిం చారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు- ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ది కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు- ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు- ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీ-డీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టు-కుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీ-తో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబెట్టు-కోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ. 32,134 కోట్లు- ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్దిదారులు రెండు నెలలు పింఛను తీసుకోక పోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు- వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీ-న్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీ-న్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని అన్నారు. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం అని చంద్రబాబు అన్నారు. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీనే దేశంలో నెంబర్ వన్ గా ఉంది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మత్స్య కార సేవలో సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. దీని వల్ల 1,29,178 మత్స్య కార కుటు-ంబాలు రూ.259 కోట్లు- అందించాం. 26 వేల మంది రైతులకు 50 శాతం రాయితీపై రూ.61 కోట్లతో వ్యవసాయ పనిముట్లు- ఇచ్చాం. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టు-కున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాను. రైతులు ఏ వాతావరణంలో ఏ పంట వేయాలో , నీరు ఎప్పుడు ఇస్తామో ముందే చెబుతాం. దాని ప్రకారం పంట వేయమని కోరుతున్నాను. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు చేపట్టి రైతులు నష్ట పోకుండా చూశాం. ఇందుకోసం రూ.273 కోట్లు- మంజూరు చేశాం. మామిడి రైతులకు కేజీకి రూ.4 చొప్పున అదనంగా ఇచ్చాం. మొత్తం 4,29,521 మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోళ్లు పూర్తిచేశాం. 50,922 మంది రైతులకు రూ.172 కోట్లు- చెల్లించాం. రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఇది. 2,358 మెట్రిక్ టన్నుల కోకో కొనుగోళ్లకు కేజీకి రూ.50 చొప్పున రూ.12 కోట్లు- చెల్లించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు- ధర కల్పించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టు-బాటు- ధర కల్పించాం.రూ.8,282 కోట్లతో ఖరీఫ్‌లో 6 లక్షల మంది రైతుల నుంచి 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, రబీలో రూ.4,575 కోట్లతో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం అని బాబు వివరించారు. సబ్సిడీ విత్తనాల నుంచి గిట్టుబాటు- ధర వరకు అండగా నిలిచాం. 2014-2019 మధ్య మా హయాంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చాం. రూ.15,279 కోట్ల రుణ మాఫీ చేశాం. ఉచితంగా భూసార పరీక్షలు జరిపి 1.33 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు వేశాం. 6 లక్షల పంట కుంటలు తవ్వించాం. రూ.1,488 కోట్లతో4.99 లక్షల మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించాం. రైతు రథం పేరుతో 23,500 ట్రాక్టర్లు సబ్సిడీపైన పంపిణీ చేశామని సీఎం తెలిపారు. ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు- ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు- మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరంక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. గతంలో ఎన్నడూ చూడని కొత్త రాజకీయాలు చూస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ఒక పార్టీ ...అమరావతి ఆడబిడ్డలను వేశ్యలుగా చిత్రీకరించింది. ఆ పార్టీ అధినేత ప్రకాశం జిల్లా పొదిలి వచ్చినప్పుడు ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని కోరగా వారిపై దౌర్జన్యం చేశారు. టీ-డీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని వైసీపీ నేత నల్లపురెడ్డి పశువులా దూషించాడు. పార్టీ అధినేత ఏం చేశాడు? మందలించకుండా.. మా వాళ్లకు చెప్తే చాలు...ఇళ్లలోకి పోయి రప్పా రప్పా లేపేస్తారని అంటు-న్నాడు. బాబాయ్ హత్య విషయంలో నన్నూ ఏమార్చారు. పల్నాడులో వైసీపీ కార్యకర్త ఆయన కారు కిందే పడితే ఎత్తి పొదల్లో పడేశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం లో మామిడికి ధర లేదని మామిడి పళ్లను ట్రాక్టర్ల కింద తొక్కించి రాజకీయ విన్యాసం చేశాడు. నెల్లూరులో జనం వచ్చినట్టు- ఫేక్ వీడియో ప్రదర్శించాడని చంద్రబాబు మండిపడ్డారు. రాజకీయ పార్టీలు ప్రజల కోసం పని చేయాలి. వారి అంతిమ లక్ష్యం అధికారమైనప్పటికీ నైతిక విలువలు, పద్ధతులు, నిబంధనలు, కట్టు-బాట్లు- తప్పనిసరిగా పాటించాలి. జగన్ ను చూసి రప్పా రప్పా, బూతుల పంచాంగం, గొడ్డలి వేట్లు- నేర్చుకోవాలా? పేదల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు నేను పనిచేస్తున్నాను. నేను అభివృద్ధి చేసిన తెలంగాణ ఎలా ఉందో చూశారుగా. అంతకు మిన్నగా ఏపీని 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ గా తయారు చేస్తానని సీఎం చంద్రబాబు తెలిపారు.







అక్షరకలం
తెలుగు దినపత్రిక


# కింగ్డమ్ పార్ట్ -2 పై అప్పుడే ప్రకటన

విజయ్ దేవరకొండ అభిమానులు కోరుకున్నట్టుగానే 'కింగ్డమ్' పార్ట్ 2 ఉంటుందని తేలిపోయింది. నాగవంశీయే ఈ విషయం చెప్పారు. కింగ్డమ్‌తో తో ఆయన విజయాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ అన్నారు. విజయ్ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు పూర్తవ్వగానే 'కింగ్డమ్ 2' మొదలవుతుందని, అందులో మరో అగ్ర హీరో కూడా ఉంటారని చెప్పారు. ఆయన ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థతో కలిసి సితార ఎంటర్-టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మించిన చిత్రమే 'కింగ్డమ్'. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. చిత్రానికి లభిస్తున్న స్పందనపై ఆనందం వ్యక్తం చేసారు. మేం ఊహించినట్టుగానే సినిమాకి మంచి స్పందన లభిస్తోంది. సాంకేతికంగా గొప్పగా ఉందనే ప్రశంసలు లభిస్తున్నాయి. ఒక తెలుగు సినిమాని హాలీవుడ్ స్థాయి సాంకేతికతతో తీశాం. థియేటర్‌కి వచ్చిన ప్రేక్షకులంతా తప్పకుండా సినిమాని ఆస్వాదిస్తారు. త్వరలోనే ఆంధ్రలో విజయోత్సవాన్ని నిర్వహిస్తాం' అన్నారు. 'కింగ్డమ్ 2'లో హీరోయిన్ పాత్రకి ప్రాధాన్యం ఉంటుందని, ఈ సినిమాలో పాట పెట్టేందుకు అవకాశం లభించలేదని ఆయన చెప్పారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన నటుడు సత్యదేవ్ మాట్లాడుతూ విజయ్ గెలిస్తే నేను గెలిచినట్టే. ఏదైనా సాధించాలనే తపనతో సొంతంగా వచ్చే ఎంతోమందికి విజయ్ స్ఫూర్తి. ఇందులోని అన్నదమ్ముల బంధం గురించి, నటుల అభినయం గురించి అంతా మాట్లాడుతున్నారు. ఈ సినిమా ఇచ్చిన ఉత్సాహంతో మరిన్ని మంచి సినిమాల్ని అందించడానికి ప్రయత్నిస్తాం అన్నారు.






## ఆసక్తికరంగా వచ్చివన వాడు గౌతమ్ టీజర్

యంగ్ హీరో అశ్విన్ బాబు చేస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'వచ్చినవాడు గౌతమ్' టీజర్ సినిమా మీద ఆసక్తి ఏర్పరిచింది. ఈ సినిమాకి మామిడాల ఎం.ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ సినిమాని నిర్మాత టి.గణపతి రెడ్డి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో - ప్రొడ్యూసర్. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు పెంచింది. ఆగస్ట్ 1 హీరో అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకి విషెష్ అందిస్తూ మేకర్స్ ఒక పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అశ్విన్ బాబు ఇం-టె-న్స్ లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఇటివలే భారీ బడ్జెట్ తో హైవోల్టేజ్ -ల్గ÷కె-మాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై టెక్నాలజీని వాడి ఈ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేశారు.

## అజయ్‌గా యోగి ఆదిత్యనాథ్ బయోపిక్

### చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ నిరాకరణ

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'అజయ్' అనే సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఈ చిత్రానికి సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా ఓ సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'అజయ్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఎ యోగి' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాకు రవీంద్ర గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. యోగి పాత్రలో బాలీవుడ్ నటు-డు అనంత్ జోషి యోగి కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో పరేష్ రావాల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రముఖ రచయిత శాంతను గుప్తా రాసిన 'ది మాంక్ హూ బికేమ్ చీఫ్ మినిస్టర్' అనే పుస్తకం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. ఈ సినిమాకి సెన్సార్ ఇవ్వడం కుదరదని వెల్లడించింది. దీంతో ఈ చిత్ర దర్శక, నిర్మాతలు ముంబై హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం దీనిపై విచారణ జరుగబోతుంది. అయితే ఈ పిటిషన్‌పై కోర్టు స్పందిస్తూ.. సెన్సార్ బోర్డును కొన్ని ప్రశ్నలు అడిగింది. ఈ సినిమాకు ప్రేరణనిచ్చిన నవల ఎనిమిదేళ్లుగా ప్రజలకు అందుబాటు-లో ఉన్నప్పుడు ఎటు-వంటి అభ్యంతరాలు రాలేదు. మరి అదే నవల ఆధారంగా తెరకెక్కిన సినిమాకు ఎందుకు అభ్యంతరాలు వస్తాయి.. సెన్సార్ ఎందుకు నిరకరించారో చెప్పాలంటూ సెన్సార్ బోర్టును హైకోర్టు ఆదేశించింది. సినిమాకు సెన్సార్ ఆలస్యం చేయడానికి గల కారణాలను వివరించాలని కోర్టు ఆదేశించింది. దీనిపై స్పందించిన బోర్డు రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని కోర్టుకు హామీ ఇచ్చింది.




## రామాయణ మ్యూజిక్‌లో కొత్త ఒరవడి


### రుద్రవీణను ఉపయోగిస్తున్న ఎఆర్ రహమాన్


బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో 'రామాయణ'దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటు-డు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటు-డు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, -కై-కేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమాకు ఆస్కార్ దిగ్గజాలు, ప్రముఖ సంగీత దర్శకులు ఆ.. రెహమాన్, హన్స్ జిమ్మర్ కలిసి సంగీతం అందిస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.రామాయణం సినిమాలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కోసం భారతీయ వాయిద్యాలలో పురాతనమైన రుద్ర వీణను రెహమాన్ ఉపయోగించబోతున్నట్లు- సమాచారం. దీనికి సంబంధించి ఇప్పటికే మ్యూజిక్ పనులు కూడా మొదలు పెట్టినట్లు- తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన వెలుబడలేదు.

## చకచకా పెద్ది మూవీ షూటింగ్

కీలకమైన సన్నివేశాల చిత్రీకరణతో 'పెద్ది' సినిమా చకచకా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. అందులో భాగంగా రామ్‌చరణ్‌తోపాటు-, ఇతర తారాగణంపై ఓ వేడుక నేపథ్యంలో సాగే సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా సెట్‌ని తీర్చిదిద్దారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే పీరియాడిక్ చిత్రమిది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. రామ్‌చరణ్ సరసన జాన్వీకపూర్ నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఈ చిత్రం కోసం శారీరకంగా ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు రామ్‌చరణ్. వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంలో కన్నడ నటు-డు శివరాజ్ కుమార్‌తోపాటు-, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్నారు.



# కోహ్లీ బాత్రూమ్‌లో ఏడవడం చూశా

## వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ బాత్రూమ్‌లో ఏడవడం చూశానని వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తెలిపాడు. 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఎదురైన ఓటమి కోహ్లీ తట్టుకోలేకపోయాడని గుర్తు చేసుకున్నాడు. కోహ్లీతో పాటు జట్టులోని ఆటగాళ్లంతా కన్నీటి పర్యంతమయ్యారని చెప్పాడు. ఇంగ్లండ్ వేదికగా జరిగిన ఈ ప్రపంచకప్‌లో అసాధారణ ప్రదర్శనతో సెమీస్ చేరిన భారత్.. తృటిలో విజయాన్ని చేజార్చుకుంది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్ రెండు రోజుల పాటు జరగ్గా.. టీమిండియా గెలుపు కోసం



జడేజా, ధోనీ ఆఖరి వరకు పోరాడారు. కానీ చివర్లో ధోనీ రనౌట్‌గా వెనుదిరిగడంతో టీమిండియాకు ఓటమి తప్పలేదు. ఆ పరాజయాన్ని భారత అభిమానులు కూడా జీర్ణించుకోలేకపోయారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న చాహల్.. ఈ మ్యాచ్‌ను గుర్తు చేసుకున్నాడు. '2019 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా ఓటమి తట్టుకోలేక కోహ్లీ కన్నీటి పర్యంతమయ్యాడు. అతనే కాదు జట్టులోని ఆటగాళ్లంతా ఏడ్చారు. నేనే చివరిగా క్రీజులో నుంచి వచ్చా. కోహ్లీని దాటి ముందుకెళ్తుంటే అప్పటికే అతని కళ్లలో నీళ్లు తిరిగాయి. ధోనీకి అదే ఆఖరి మ్యాచ్. ఆ క్షణమే బౌలింగ్‌లో నేను 15 పరుగులు తక్కువగా ఇవ్వాల్సిందని అనిపించింది. నేను ఇంకొంచెం ఉత్తమంగా బౌలింగ్ చేసి ఉంటే బాగుండేదనిపించింది.'అని చాహల్ పేర్కొన్నాడు. ఆ మ్యాచ్‌లో చాహల్ 10 ఓవర్లో 63 పరుగులిచ్చి ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. ఈ ఓటమి కారణంగా విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఒక్క ఐసీసీ టైటిల్‌ను అందించలేకపోయాడు. అతని సారథ్యంలో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేసింది. అతని సారథ్యంలో టీమిండియా 2017



ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ చేరడం, 2019 వన్డే ప్రపంచకప్ సెమీస్, డబ్ల్యూటీసీ 2021 ఫైనల్ చేరింది. కానీ తృటిలో టైటిల్ అందుకోలేకపోయింది. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ.. ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు సుదీర్ఘ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు.



# బుమ్రాపై బీసీసీఐ సీరియస్?

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా విషయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లండ్ పర్యటనలో జస్‌ప్రీత్ బుమ్రా మూడు టెస్ట్‌లు మాత్రమే ఆడిన విషయం తెలిసిందే. ఓవల్ వేదికగా గురువారం ప్రారంభమైన ఆఖరి టెస్ట్ మ్యాచ్‌కు బుమ్రా దూరంగా ఉన్నాడు. వర్క్‌లోడ్‌లో భాగంగానే అతన్ని టీమిండియా మేనేజ్‌మెంట్ దూరంగా ఉంచింది. అయితే బుమ్రాకు రెస్ట్ ఇవ్వడాన్ని మాజీ క్రికెటర్లు తప్పుబట్టారు. అన్ని మ్యాచ్‌లు ఆడలేనప్పుడు సిరీస్‌లకు



ఎంపిక చేయడం ఎందుకని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే బుమ్రా విషయంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటేనే బుమ్రాను జట్టులోకి తీసుకోవాలని సెలెక్టర్లకు సూచించినట్లు వార్తలు వస్తున్నాయి.'స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ కోచ్‌లు ఎప్పటికప్పుడు ఆటగాళ్ల వర్క్‌లోడ్‌పై అధ్యయనం చేస్తూనే ఉంటారు. బుమ్రా ఫిట్‌గా ఉండటం జట్టుకు కీలకం. వైద్య బృందం పర్యవేక్షించిన తర్వాతే అతన్ని తుది జట్టులో ఆడించడం జరుగుతుంది. అతను అన్ని మ్యాచ్‌లు ఆడగలడని భావిస్తేనే ఏదైనా సిరీస్‌కు ఎంపిక చేయాలనే ఆలోచనలో బీసీసీఐ, సెలెక్షన్ కమిటీ ఉంది.'అని ఓ బీసీసీఐ అధికారి చెప్పినట్లు జాతీయ మీడియా పేర్కొంది.అయితే ఈ వార్తలను టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ఖండించాడు. ఇందులో నిజం లేదని చెప్పాడు. 'బుమ్రాపై వస్తున్నవన్నీ తప్పుడు



వార్తలే. అతన్ని అన్ని మ్యాచ్‌ల్లోనూ ఆడించాలని అనుకుంటాం. కానీ అతని శరీరం సహకరించాలి కదా? అతని శరీరానికి గౌరవం ఇవ్వాలి. అందుకే బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌ను జాగ్రత్తగా పరీక్షిస్తున్నాం. ఇష్టానుసారం ఆడుతానని బుమ్రా ఎప్పుడూ చెప్పలేదు. ఇలాంటి కామెంట్స్ రావడం బాధాకరం. మూడు టెస్ట్‌లు మాత్రమే ఆడుతానని సిరీస్‌కు ముందే చెప్పాడు. ఆ మ్యాచ్‌లు ఏంటో మేనేజ్‌మెంటే నిర్ణయించాలన్నాడు. పరిస్థితులకు అనుగుణంగా మేం నిర్ణయాలు తీసుకున్నాం.'అని డస్కాటే పేర్కొన్నాడు.జస్‌ప్రీత్ బుమ్రా సుదీర్ఘ కాలంగా వెన్ను గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. అతని విలక్షణమైన బౌలింగ్ శైలి కారణంగా వెన్నుపై అదనపు భారం పడుతోంది. గతేడాది టీ20 ప్రపంచకప్ ముందు జట్టుకు దూరమైన బుమ్రా.. న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బరిలోకి దిగాడు. ఈ పర్యటనలో కెప్టెన్‌గా జట్టు బౌలింగ్ భారాన్ని ఒక్కడే మోసాడు. ఆ సిరీస్ ఆఖరి మ్యాచ్‌లో గాయపడిన అతను ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడలేదు. మళ్లీ ఐపీఎల్‌తోనే రీఎంట్రీ ఇచ్చాడు. నాలుగో టెస్ట్‌లో బుమ్రా పేస్ దారుణంగా పడిపోయింది. చీల మండ గాయంతో కూడా అతను ఇబ్బంది పడ్డాడు. ఈ క్రమంలోనే అతను ఆఖరి మ్యాచ్‌కు దూరమయ్యాడు.



# ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువగా ఉన్న మండలాలలో ఈ నెల 10 నాటికి 50% పురోగతి వచ్చేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ( అక్షర కలం ప్రతినిధి ):**



శనివారం ఆమె పెద్దఊర ఎంపిడివో కార్యాలయంలో నాగార్జున సాగర్ నియోజక వర్గ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పై ఎంపిడివోలు,ఏ ఈ, ఏ పి ఎం, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఇల్లు మంజూరై నిర్మించుకోనెందుకు ఆర్థిక స్థితి లేని లబ్ధిదారుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఋణ సహాయం అందించి ఇల్లు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఏ పి ఎం లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పూర్తిగా అర్హులే ఉండాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. అంతేకాక పాఠశాల ఆవరణ, వంటగది, స్టార్ రూమ్ ను, పరిసరాలను, పరిశీలించారు. విద్యార్థులకు సరైన భోజనం విద్యను అందించాలని చెప్పారు. ఆ తర్వాత ప్రాథమిక వైద్య ఆరోగ కేంద్రాన్ని సందర్శించి ఓపి రిజిస్టర్, ఏఎన్ సి, మందుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఎంపీడీవో లు,తహసిల్దార్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ శాసన సభ ప్రాంగణములో తెలంగాణ శాసన మండలి భవనం పునర్నిర్మాణ పనులపై ఆర్ అగాఖాన్ సంస్థ, మరియు తదితర అధికారులతో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమీక్ష సమావేశం



**హైదరాబాద్ (అక్షర కలం ప్రతినిధి):**

ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ " వర్షాకాల శాసన సభ మరియు శాసన మండలి సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. రానున్న సమావేశాలు అసెంబ్లీ పక్కనే ఉన్న ఈ భవనంలో నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. తాజాగా ఇప్పటి వరకు పూర్తి అయిన పనుల గురించి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఆరా తీశారని , ఖచ్చితంగా శాసన మండలి సమావేశాలు పాత భవనంలోనే నిర్వహించాలని సీఎం



ఆదేశించారని ఆయన వివరించారు. పనులలో ఎలాంటి జాప్యం చేయకుండా , వేగం పెంచాలని , త్వరగా భవనాన్ని పూర్తి చేసి శాసన మండలి అధికారులకు అప్పగించాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహచార్యులు , తదితరులు కూడా పాల్గొన్నారు.



# అభినయాల తారకి..
# అక్షర నీరాజనం..

చారడేసి కళ్లు.. వంకీల జుట్టు.. అన్నింటికి మించిన అభినయం.. ఆమెను గొప్పనటిని చేశాయి. వెండితెరపై వెలుగొందిన తార.. కృష్ణుడు అంటే ఎన్టీఆర్ ఎలాగో, సత్యభామ అంటే జమునే మన మదిలో మెదులుతారు. మిస్సమ్మ చిత్రంలో అమాయకత్వం.. పండంటికాపురంలో రాణీ మాలినీదేవి.. మూగమనసులలో గౌరమ్మ.. గుండమ్మ కథలో పెంకిపిల్ల.. ఇలా అనేక పాత్రలు ఆమె అద్భుత అభినయానికి అద్దంపడతాయి. నాటితరం తెలుగు ప్రేక్షకుల్లో ఆమె అభిమానులు అనేకమంది.. ఆమె స్టయిల్‌ను ఫాలో అయిన నాటి మహిళలు ఎందరో.. తెలుగు చిత్ర పరిశ్రమలో కథానాయకులుగా రాణించినవాళ్లు ఎంతోమంది ఉన్నారు. అందులో కొందరు మాత్రమే తమదైన కళా ప్రతిభను ప్రదర్శించి, తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అలాంటి నటీమణుల్లో మణిపూస జమున. ఆమె మాతృభాష తెలుగు కాకపోయినా, తెలుగింటి అమ్మాయిగా ప్రేక్షకుల మదిలో స్థిరస్థాయిగా నిలిచిపోయారు.తండ్రి వ్యాపారరీత్యా మకాం దుగ్గిరాలకు మార్చారు. అక్కడే జమున హైస్కూలు విద్యాభ్యాసం మొదలైంది. చదువులోనే కాదు.. ఆటపాటల్లోనూ జమున ఫస్టే. అంతరజిల్లా పాటల పోటీల్లో జమునకు ప్రథమ బహుమతి వచ్చింది. అప్పటి





నుంచీ నటన, గానం, సంగీతంపై ఆమె మక్కువ ఏర్పడింది. 'ఛలో ఢిల్లీ' నాటకంలో వసుంధర పాత్ర పోషించారు. అప్పట్లో కమ్యూనిస్టుల ప్రాభవం.. ప్రజానాట్యమండలిగా వర్ధిల్లుతున్న దశ. ఆ సమయంలో గరికపాటి రాజారావుగారు జమునతో 'మా భూమి' నాటకంలో కమల చెల్లెలుగా కీలకపాత్ర వేయించారు. ఆమె నటనను చూసి, సినీ పరిశ్రమకూ రాజారావుగారే పరిచయం చేశారు. బుర్రకథ పితామహుడు నాజర్ ఆధ్వర్యంలో జమున శిక్షణ తీసుకొన్నారు. సంగీతం అంటే జమునకు మక్కువ. చిన్నప్పుడే హార్మోనియం, వీణ నేర్చుకొన్నారు.

సినీ అరంగేట్రం..

దుగ్గిరాలకు చెందిన శ్రీమన్నారాయణకు చిత్రసీమతో అనుబంధం ఉంది. ఆయన కొన్ని చిత్రాల్లో నటించారు. ఆయన సిఫార్సు మేర 'జై వీర భేతాళ' అనే జానపద చిత్రంలో కథానాయికగా జమునకు అవకాశం వచ్చింది. అందులో గుమ్మడి కథానాయకుడు. స్కూలు ఫైనల్ పరీక్షల్ని సైతం పక్కన పెట్టి, అమ్మానాన్నలతో మద్రాస్ బయల్దేరింది జమున. 'జై వీర భేతాళ'లో మంచి వేషమే. ఈ సినిమాతో కెరీర్ మలుపు తిరుగుతుందనుకున్నారు జమున. కానీ దురదృష్టవశాత్తూ ఆ చిత్రం మధ్యలోనే ఆగిపోయింది. అయితే.. జమున నిరాశ పడలేదు. ఆ విషయం ఆమె ఎక్కడా ప్రస్తావించేవారు కాదు. ఆ వెంటనే ప్రజానాట్యమండలికి చెందిన గరికపాటి రాజారావు నిర్మించిన 'పుట్టిల్లు'లో ఛాన్స్ వచ్చింది. ఈ సినిమా సెట్స్‌పై ఉండగానే 'వద్దంటే డబ్బు' ఆఫర్ వచ్చింది. అయితే ఈ రెండు చిత్రాలూ బాక్సాఫీసు దగ్గర బోల్తా పడ్డాయి. తొలి సినిమా ఆగిపోవడం, రెండు చిత్రాలు ఫ్లాప్ అవ్వడంతో జమున కెరీర్ ఏమవుతుందోనని అనుకున్నారు. కానీ 'మా గోపీ' చిత్రం ఆర్థికంగా విజయం సాధించడంతో పాటు జమునకూ మంచిపేరు తెచ్చింది. 'నిరుపేదలు', 'మిస్సమ్మ', 'వదిన గారి గాజులు', 'అంతా మనవాళ్లే' ఇలా వరుస విజయాలతో జమున చిత్రసీమలో ఒక వెలుగు వెలిగారు. ఏ పాత్రకైనా జమున సరితూగుతుందన్న గుర్తింపు తెచ్చుకొన్నారు. 'దొంగరాముడు', 'తెనాలి రామకృష్ణ', 'మూగ నోము', 'రాము', 'బొబ్బిలి యుద్ధం', 'నాదీ ఆడజన్మే', 'పూల రంగడు', 'రాముడు – భీముడు'... ఇలా ఒకటా రెండా, పదుల సంఖ్యలో సినిమాలన్నీ సూపర్ డూపర్ హిట్ అయ్యాయి. అన్నపూర్ణ, జగపతి, సురేశ్ ప్రొడక్షన్స్ వంటి పెద్ద సంస్థలన్నింటిలోనూ జమున చిత్రాలు చాలానే చేశారు. ఎన్టీఆర్‌తో ఏకంగా 31 చిత్రాల్లో జమున కథానాయికగా నటించారు. దాదాపు అవన్నీ హిట్లే. అన్నింట్లోనూ రకరకాల పాత్రలు చేయడం వైవిధ్యభరితంగా జమున పేరొందారు. అలా జమున కెరీర్ నాన్‌స్టాప్‌గా దూసుకుపోయిందనే చెప్పాలి.

### పదేళ్లుగా కథనాయికగా..

కథానాయికగా పదేళ్లు చిత్రసీమలో ఉండడం ఓ అరుదైన ఘనత. దానికి కారణం.. విభిన్నమైన పాత్రలు, విలక్షణమైన నటన. అల్లరి అమ్మాయిగా, పొగరుబోతు గృహిణిగా, అమాయకపు ఇల్లాలిగా ఇలా అన్ని పార్శ్వాలూ పలికించారు. సత్యభామ పాత్రలకు ఆమెదే పేటెంట్. సత్యభామ పాత్రని ఎలా చేయాలో భావి తరాలకు ఆమె ఓ పాఠం నేర్పించి వెళ్లారు. 'వినాయక చవితి'లో తొలిసారి సత్యభామ అవతారం ఎత్తారు జమున. అందులో ఆ పాత్ర సాత్వికంగానే ఉంటుంది. 'శ్రీకృష్ణ తులాభారం'లో మాత్రం సత్యభామగా జమున విశ్వరూపం చూడొచ్చు. 'సత్యభామ పాత్రని నువ్వు చేయలేవు..' అని హితులు, శ్రేయోభిలాషులు ఆమెను వెనక్కిలాగే ప్రయత్నం చేస్తే ఓ ఛాలెంజ్‌గా స్వీకరించి, ఆ పాత్రని రక్తికట్టించారు. అప్పటి నుంచీ.. సత్యభామ పాత్రంటే జమున గుర్తుకురావడం పరిపాటి. 'పండంటి కాపురం'లో రాణీ మాలినీదేవి.. పాత్ర జమున కెరీర్‌లో మరో కలికితురాయి.

ట్రెండ్ ఫాలోయర్..

పెద్దింటి అమ్మాయిగా రాణీమాలినీ దేవిగా ఆమె చూపించిన దర్పం.. ఇంకెవ్వరికీ సాటి రాదు. జమున కట్టు బొట్టు కూడా కొత్తగా కనిపిస్తాయి. ఆమె కళ్లకు పెట్టుకునే కాటుక దగ్గర నుంచి, ఆమె చీర కట్టుకూ అప్పట్లో ఎంతోమంది అభిమానులు. 'జమున చీరలొచ్చారు' అంటూ వస్త్ర దుకాణాల దగ్గర బోర్డులు పెట్టేవారంటే.. ఆ రోజుల్లో జమున క్రేజ్‌ని ఎంతుందో అర్థం చేసుకోవొచ్చు. ఆమె స్టయిల్‌ను హావభావాలతో సహా నాటి మహిళలు ఫాలో అయ్యేవారంటే అతిశయోక్తి కాదు.



ఆమె మాట తీరు, ఆ దర్పం అన్నీ ఆమె అభిమానులు చాలామంది అనుకరించేవారు.

### ఇష్టాయిష్టాలు..

జమునకు కుక్కలంటే చాలా ఇష్టం. ఆమె ఇంట్లో ఎప్పుడూ ఓ అరడజను బుజ్జి కుక్కలు తిరుగుతూ ఉంటాయి. దాదాపు తన జీవిత కాలంలో దాదాపుగా వంద కుక్కపిల్లల్ని పెంచుకొన్నారావిడ. ఆమెకు వెన్న, మీగడ అంటే ఎంతో ఇష్టం. తన స్నేహితుల దగ్గరికి ఆమె ఎప్పుడు వచ్చినా.. వారు ఆమె దగ్గరికి వచ్చినా వెన్న, మీగడ తీసుకుని వస్తారు. ఆమెకు అవి అంటే అత్యంత ప్రీతిపాత్రం.

### విభేదాలు..సర్దుబాట్లు..

'భూకైలాస్' చిత్రం షూటింగ్‌లో జరిగిన ఓ సంఘటన కారణంగా ఎన్టీఆర్, ఏయన్నార్ జమునతో కలసి నటించకూడదని నిర్ణయించుకొన్నారు. ఆ తర్వాత మూడేళ్ల పాటు వీరి ముగ్గురి మధ్య మాటలే లేవు. 'గుండమ్మ కథ' చిత్రంతో వీరి మధ్య రాజీ కుదిరింది. ఎన్టీఆర్, ఏయన్నార్, జమున లను ఒకచోట కూర్చో బెట్టి రాజీ కుదిర్చింది చక్రపాణి. అక్కినేని సరసన గుండమ్మ కథ చిత్రంలో నటించిన జమున ఈ ఒప్పందంలో భాగంగా నందమూరితో 'గులేబకావళి కథ' చిత్రంలో నటించారు. అలాగే అక్కాచెల్లెళ్లలా ఉండే సావిత్రితో కూడా ఎవరో గిట్టనివాళ్లు తగాదా పెట్టారని, ఏడాదిపాటు మాట్లాడుకోలేదనీ, ఆ తర్వాత మళ్లీ కలిసిపోయామని జమున ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అలాగే తమిళ చిత్రసీమలో జయలలితతోనూ రిహార్సల్స్ సందర్భంలో గొడవపడినా, ఆమె నటన చూసి, ఫిదా అయినట్లు జమున ఒక సందర్భంలో చెప్పారు.

### కొత్త హీరోలతోనూ..

హీరోయిన్‌గా అగ్ర స్థానంలో ఉన్న తరుణంలో కూడా కొత్త హీరోల సరసన నటించడానికి జమున అభ్యంతరం చెప్పేవారు కాదు. కైకాల సత్యనారాయణ తొలి చిత్రం 'సిపాయి కూతురు'లో జమునే హీరోయిన్. అలాగే రమణమూర్తి తొలి చిత్రం 'ఎమ్మెల్యే'లో కూడా జమున కథానాయికగా నటించారు. అలాగే హరినాథ్ తొలిచిత్రం 'మా ఇంటి మహలక్ష్మి'లో జమునే కథానాయిక. వీరి తర్వాత తరంలో కృష్ణంరాజు విలన్ వేషాల నుంచి హీరో పాత్రలు వేయడం మొదలుపెట్టినప్పుడు ఆయన సరసనా జమున నటించారు. సాధారణంగా హీరోయిన్లకు కెరీర్ చాలా తక్కువ. నిత్యం పోటీని ఎదుర్కొంటూ కొంతకాలం తర్వాత తెర మరుగవుతుంటారు. కానీ జమున విషయం అలా కాదు. ఎన్టీఆర్, ఏయన్నార్‌తో ప్రారంభించి, తర్వాతి తరం హీరోలు కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు, రామకృష్ణతో కూడా ఆమె నటించారు. హాస్య చిత్రాల కథానాయకుడు చలం సరసన 'మట్టిలో మాణిక్యం' సినిమాలో జమున హీరోయిన్‌గా నటించడం ఆ రోజుల్లో సంచలనం. దాదాపు పాతికేళ్లు హీరోయిన్‌గా కొనసాగి, జమున చరిత్ర సృష్టించారు.

### ఆ పాట నాడు గొప్ప క్రేజ్..

ఎన్టీఆర్, కృష్ణ హీరోలుగా నటించిన 'దేవుడు చేసిన మనుషులు' చిత్రంలో 'తొలిసారి నిన్ను చూశాను నేను' పాటలో జమున ఇచ్చిన అప్పియరెన్స్ అప్పట్లో పెద్ద క్రేజ్. అందులో హీరో అమ్మాయిలతో ఎక్కువగా తిరుగుతుంటాడు. అలాంటి క్యారెక్టర్ పక్కన ఎందుకు చేశావంటూ జమున విమర్శలు సైతం ఎదుర్కొన్నారు. ఆ సమయంలో కృష్ణ, జమున 'మమత' చిత్రంలో కలసి నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కొడైకెనాల్‌లో జరుగుతున్నప్పుడు 'దేవుడు చేసిన మనుషులు' చిత్రం పాటలో నటించమని కృష్ణ అడిగితే జమున కాదనలేకపోయారని ఒక సందర్భంలో ఆమె చెప్పారు.

బహుభాషా నటి..

జమున కన్నడ అమ్మాయి అయినా.. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో కూడా నటించారు. ఆ చిత్రాలు కూడా ఘన విజయాలందుకున్నాయి. తమిళ మహానటులు ఎంజీఆర్, శివాజీ గణేశన్, జెమినీ గణేశన్ వంటి వారితో జమున నటించి, ఆకట్టుకున్నారు. 'పణం పడుత్తుం పాడు' (1954), చిత్రంతో కోలీవుడ్‌కు పరిచయమయ్యారు. 'మిస్సియమ్మ(మిస్సమ్మ)', తెనాలి రామన్, తంగమలై రహస్యం, తిరుట్టు రామన్, నాళయతీర్పు వంటి పలు విజయవంతమైన చిత్రాలు జమున నటించినవే. క్యారెక్టర్ నటిగా 'తూంగాదే తంబి తూంగాదే' చిత్రంలో కమల్‌హాసన్‌కు తల్లిగా నటించారు. అప్పట్లో తమిళ పరిశ్రమలో హీరోలకు సమానంగా పారితోషికం పొందిన సావిత్రి తర్వాత ఆ స్థాయిలో అందుకున్న నటి జమునే.

మూడేళ్ల పాటు ఇద్దరు అగ్ర హీరోలు జమునని దూరం పెట్టారు. ఆ సమయంలో జమున బాలీవుడ్‌పై దృష్టి పెట్టారు. అక్కడ 12 చిత్రాల్లో నటించారు. 'మిలన్' చిత్రం ఆమెకు ఎంతో పేరు తీసుకొచ్చింది. ఈ సినిమాకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు వచ్చింది. అప్పుడే చాలామంది ముంబైకి మకాం మార్చేయమని జమునకు సలహా ఇచ్చారు. అందుకు ఆమె సమ్మతించలేదు. తెలుగు చితస్రీమని వదల్లేదు. 'గుండమ్మ కథ'తో జమున హవా మళ్లీ మొదలైంది. కథానాయికగా కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే తిరుపతిలో జువాలజీ లెక్చరర్‌గా పనిచేస్తున్న రమణారావుని వివాహం చేసుకొన్నారు జమున. పెళ్లి తరవాత కూడా పదేళ్ల పాటు కథానాయికగా అగ్ర స్థానంలోనే ఉన్నారు. అందుకు భర్త సహకారం చాలా ఉందని ఆమె ఒక సందర్భంలో చెప్పారు. ఆ తరవాత కొడుకు వంశీకృష్ణ, కూతురు స్రవంతి పుట్టారు. అటు పిల్లల్ని చూసుకొంటూ, ఇంటి వ్యవహారాలు చక్కబెట్టుకొంటూ, సినిమాల్లోనూ జమున రాణించారు.

### నా కూతుర్ని చూసి గర్వపడుతుంటా!



స్రవంతి ప్రపంచస్థాయి కళాకారిణిగా రాణిస్తుంది. అమ్మగా ఇంతకంటే సంతోషం ఏం కావాలి? ఐ లవ్ హర్. మనవడూ అమ్మ దారిలోనే గుర్తింపు తెచ్చుకుంటున్నాడు అని ఆమె కూతురు, మనవడు గురించి సగర్వంగా చెబుతారామె.

### కలకాలం కళాకారిణిగా..



కళాకారుల సమాఖ్య అధ్యక్షురాలిగా ఎనలేని సేవలు చేశారు జమున. రాష్ట్రమంతా తిరిగి పదివేల మంది కళాకారుల వివరాలు సేకరించారు. వాళ్లకు ఇళ్లస్థలాలు మంజూరు చేయడంలో కృషి చేశారు. కొన్ని కాలనీలకు 'జమున' పేరు పెట్టడం ఆమె కృషికి నిదర్శనం.



# భూ భారతిలో పేరుంటేనే భూమి భద్రం

వ్యవసాయం వ్యాపారంగా మారింది

రైతు చట్టాలపై అవగాహన ఉండాలి– రైతు కమీషన్ సభ్యులు భూమి సునిల్ కుమార్

అనుభవదారు కాలం రావాలి – వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్



అక్షర కలం/ కారేపల్లి:

కారేపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భూమికి భద్రత కల్పించటానికి రూపొందించిన భూ భారతిలో పేరుంటే భూమి హక్కు భద్రత ఉన్నట్లే అని తెలంగాణ భూ భారతి రూపకర్త, రైతు కమీషన్ సభ్యులు భూమి సునిల్‌కుమార్ అన్నారు. భూభారతి, రైతుహక్కులపై శనివారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం రైతు వేదికలో అవగాహన సదస్సు జరిగింది. ఈసదస్సులో సునిల్‌కుమార్ మాట్లాడుతూ ధరణిలో లోపాల పుట్ట అని దానిని సవరించి రైతు భూమికి భద్రత, భరోసా కోసం తీసుకవచ్చిందే భూ భారతి అని అన్నారు. రాష్ట్రంలో సాగులో ఉన్న 18లక్షల ఎకరాలు ధరణిలో ఎక్కలేదన్నారు. ఆ భూములకు హక్కు కల్పించటానికి భూ భారతిలో అవకాశం కల్పించటం జరిగిందన్నారు. దానికి భూ రెవిన్యూ సదస్సులలో 30 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటారని ఆశించామని, రైతులకు సరైన అవగాహన లేక పోవటంతో కేవలం 8.44 లక్షలు మంది మాత్రమే దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం జీవనవిధానం నుండి వ్యాపారం రూపారంతరం చెందిందని రాష్ట్రలో 10 లక్షల ఎకరాలలో కార్పొరేట్ సంస్థలతో ఒప్పంద వ్యవసాయం సాగుతుందన్నారు. ఈ ఒప్పంద వ్యవసాయంకు ఎలాంటి ఎంవోయు లేక పోవటంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. వ్యవసాయానాకి 174 న్యాయ చట్టాల సారంగా ఉందన్నారు. రైతు చట్టాలపై అవగాహనతో న్యాయ రక్షణ పొందవచ్చున్నారు. చట్టాలు వాడుకుంటేనే సాగు సాగుతుందాన్నరు.

**అనుభవదారు కాలం రావాలి – వైరా ఎమ్మెల్యే**

ధరణిలో అనుభవదారుని కాలం లేక పోవటంతో రైతులు తీవ్రనష్టపోయారని భూ భారతిలో అనుభవదారుని కాలం తీసుకరావాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కోరారు. ప్రాంతాల వారిగా చట్టాలు ఉన్నాయని వాటిని కాపాడుకుంటునే భూ భారతి పటిష్టంగా అమలు జరుగుతుందన్నారు. ఏజన్సీ ప్రాంతంలో గిరిజన, గిరిజనేతరులు సోదరులుగా మసలుతున్నారన్నారు. ధరణిని తీసుకవచ్చిన కేసీఆర్ అనుభవదారుకాలంతొలగించి రైతు ఆత్మహత్యలు, భూతగాదాలకు కారకుడ్కెనారని విమర్శించారు. ఈసందర్భంగా రైతులు తమ సమస్యలను రైతు కమీషన్ సభ్యులకు వివరించారు. నిషేదిత జాబితాలో పడిన భూములు, వారసత్వ భూమి బదాలాయింపు, కాస్తుకాలం వంటి సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరారు. ఈకార్యక్రమంలో రైతు కమీషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సోసైటీ చ్కెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, తహసీల్ధార్ అనంతుల రమేష్, ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఏవో బట్టు అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు తోడల్లుడు బాబూరావు స్వర్గస్తులయ్యారు



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తోడల్లుడు(సడ్డకుడు)బూర ముత్తిలింగం (బాబూరావు) శుక్రవారం అర్ధరాత్రి (శనివారం తెల్లవారుజామున) స్వర్గస్తులయ్యారు.సమాచారం తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర ఢిల్లీ నుంచి హుటాహుటిన బయలుదేరి హైదరాబాద్ మన్సూరాబాద్ లోని బాబూరావు నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయాన్ని సందర్శించారు.ఎంపీ రవిచంద్ర–విజయలక్ష్మీ,పెద్దన్న–వదినె వద్దిరాజు కిషన్ –శశిరేఖ, తమ్ముడు–మరదలు వద్దిరాజు వెంకటేశ్వర్లు–ఉమా మహేశ్వరి, కూతుళ్లు జే.ఏన్.సునీత, డాక్టర్ గంగుల గంగాభవాని తదితర కుటుంబ సభ్యులు,బంధువులు బాబూరావు పార్థివదేహంపై పూలదండలు వేసి నివాళు లర్పించారు.వద్దిరాజు సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి శోకతప్తులైన దివంగత బాబూరావు సతీమణి రాజ్యలక్ష్మీ,కూతుళ్లు–అల్లుళ్లు స్రవంతి–నర్సింహారావు,శ్రావణి–సంపత్ లను ఓదార్చి, పరామర్శించారు,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఎంపీ రవిచంద్ర,పెద్దన్న కిషన్, తమ్ముడు వెంకటేశ్వర్లు తదితరులు స్వర్గీయ బాబూరావు భౌతికకాయాన్ని ఉంచిన పాడేను మోసి అంతిమయాత్రలో పాల్గొన్నారు.బాబూరావు సోదరుడి కుమారుడు సతీష్ చేత అంతిమ సంస్కారాలు జరిపించారు.దివంగత బాబూరావు పార్థివదేహాన్ని అత్త గూడ వెంకటనర్సమ్మ,ఆమె కుమారులు రాజేష్, సతీష్,సమీప బంధువు వద్దిరాజు రమేష్ తదితరులు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.



# కోహెడ ఎస్ఐ అభిలాష్, గ్రామ విపిఓ తో కలిసి శ్రీరాములపల్లి గ్రామాన్ని సందర్శించారు......

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు.

ప్రశాంతమైన వాతావరణం లో ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలి

–గత ఎన్నికలలో గొడవలు చేసిన వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది

ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం

లిసీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలి

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు

కోహెడ (అక్షర కలం ప్రతినిధి ):



ఈ సందర్భంగా ఎస్ఐ అభిలాష్, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హ్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# బనకచర్లపేరుతో బి ఆర్ఎస్ రాజకీయం

టీడీపీ బలోపేతంతో కేటీఆర్‌కు భయం పట్టుకుంది – టీడీపీ

సమావేశంలో మాట్లాడుతున్న మండేపూడి శ్రీనివాసరావు..





అక్షర కలం/ కారేపల్లి:

కారేపల్లి : బనకచర్ల ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తుందని టీడీపీ నేత మండెపూడి శ్రీనివాసరావు అన్నారు. శనివారం కారేపల్లిలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా ప్రాజెక్టుల పేరుతో ప్రజల సొమ్ము దోచుకతిన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం అధికారం చేజారటంతో ప్రజలను రెచ్చగొట్టెయత్నం చేస్తున్నారన్నారు. ప్రాంతీయ విద్వేషాలతో గద్దెనెక్కాలని చూస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ని చంద్రబాబు శిష్యుడని దెప్పిపొడుస్తున్న కేటీఆర్ తన తండ్రికి రాజకీయ బిక్షపెట్టింది చంద్రబాబు అని విషయం మరిచారన్నారు. కాళేశ్వరం,గొర్రెలు, లిక్కర్ స్కామ్ ల నుండి ప్రజల దృష్టిని మరల్చటానికి బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు నష్టమంటూ ప్రాంతీయ విధ్వేషాలు రాజేయాలని చూస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై టీడీపీ కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికలలో పొత్తుల విషయమై రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు తాళ్లూరి అప్పారావు, జాస్తి జనార్ధన్ రావు, అరెం రామయ్య, దారావత్ రాజు, చిర్రా భద్రయ్య, గంగరబోయిన శ్రీనివాస్, మండలనాయకులు చిన్ని శ్రీనివాస్, కొత్త తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు విరాళాలు ఇస్తున్న విధంగానే దాతలు గ్రంథాలయాలకు విరాళాలు ఇవ్వాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి.......



హుస్నాబాద్ ( అక్షర కలం ప్రతినిధి ):



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని విశ్రాంత ఉపాధ్యాయుల భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పుర ప్రముఖులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ అనిత, శ్రీనివాస్ ల కుమారుడు మణికంఠేశ్వర్ రెడ్డి చదివి ఉద్యోగం సాధించిన గ్రూప్స్ మెటీరియల్ ను గ్రంథాలయానికి అందించారు. మణికంఠేశ్వర్ తండ్రి శ్రీనివాస్ రెడ్డి చిన్నతనం నుండి కష్టపడి చదువుకున్నాడని, అంచలంచెలుగా ఎదుగుతూ ఇప్పుడు ప్రొహిబిషన్ డిఎస్పీగా ఉద్యోగం చేస్తుండడం హుస్నాబాద్ కు గర్వకారణం అని కేడం లింగమూర్తి అన్నారు. శ్రీనివాస్ రెడ్డి కుమార్తె ఐటి ఉద్యోగం చేస్తుండగా కుమారుడు కష్టపడి చదివి గ్రూప్స్ ఉద్యోగం సాధించడం అభినందనీయమన్నారు. హుస్నాబాద్ సాయిబాబా గుడి పక్కన త్వరలో గ్రంథాలయం ప్రారంభమవుతుందని, గ్రంథాలయాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలన్నారు.

# 2036 ఒలింపిక్స్ కు రాష్ట్ర క్రీడాకారులను సిద్ధం చేయటమే ప్రభుత్వ సంకల్పం: మంత్రి వాకాటి శ్రీ హరి




హైదరాబాద్: ఆగస్టు2,( అక్షర కలం ప్రతినిధి ):

యువతను క్రీడల వైపు మళ్ళిస్తూ , అంతర్జాతీయ స్థాయి క్రీడాకారు లుగా తీర్చి దిద్దు ట కు తెలంగాణ క్రీడల పాలసీని తీసుకురావడం జరిగిందని రాష్ట్ర క్రీడల యువజన సర్వీసుల పశుసంవర్ధక శాఖ మంత్రి వాకటి శ్రీహరి పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో ఫస్ట్ ఎడిషన్ తెలంగాణ స్పోర్ట్స్ కన్ క్లేవ్ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసులు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే కొత్తగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తూ అన్ని క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తీసుకువచ్చిన ఈ పాలసీ ద్వారా క్రీడలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని అన్నారు. క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ వాటి ప్రాముఖ్యతను పెంచే విధంగా నూతన క్రీడా విధానం అమలు చేస్తూ అమలు చేయుటలో పని చేస్తామని మంత్రి తెలిపారు. ఈ పాలసీ అమలులో గతంలో క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు, దీర్ఘకాలంగా క్రీడల్లో ఉన్న వారు, క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించే వారికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ప్రారంభిస్తున్న క్రీడల పాలసీ క్రీడల అభివృద్ధి కొరకు క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయుటకు దోహదపడుతుందని మంత్రి తన అభిప్రాయాన్ని తెలిపారు. ఈ పాలసీలో పొందుపరిచిన జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహకుల సహాయ సహకారాలు తీసుకొని ఆస్థాయిలో క్రీడల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. 2036లో జరిగే ఒలింపిక్స్ ను లక్ష్యంగా చేసుకొని క్రీడాకారులకు ఆయా క్రీడలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, తమ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే విధంగా క్రీడాకారులకు విధి విధానాలను కల్పిస్తూ ఈ పాలసీకి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ




చూపారని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం బడ్జెట్లో క్రీడలకు ఎక్కువ నిధులు కేటాయించిందని, క్రీడల స్టేడియాలకు, క్రీడాకారుల వసతులకు, వసతులకు క్రీడాకారులకు కల్పించే మౌలిక వసతులకు అధిక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, అడ్వైజర్ జితేందర్ రెడ్డి, మాజీ మంత్రి వేణుగోపాల చా%జ%రి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్ రంజన్, %బాూ% వైస్ ఛైర్మన్ మరియు ఎం.డి. సోనీ బాల, గోపిచంద్ అకాడమీ ఫౌండర్ పుల్లెల గోపీచంద్, ప్రముఖ క్రీడాకారులైన గగన్ నారంగ్, అంజు బాబి జార్జ్, సుమిత్ పాండే, అభినవ్ బింద్రా, రవికాంత్ రెడ్డి, నీలం బాబర్ దేశాయ్, తతగత ముఖర్జీ, సబనాయకన్ విశ్వనాథ్, అడిళ్ళ సుమరివాల, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కోచ్స్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి జై .రాజశేఖర్, టి.ఓ.ఎ కార్యదర్శి పి. మల్లారెడ్డి, ఎస్ ఎ టి సి సి ఎ కోచ్స్ ప్రెసిడేంట్ సత్యవాణి కార్యదర్శి గోకుల్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ సీనియర్ నాయకులు ఎండి జాంగిర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి







(అక్షర కలం ప్రతినిధి ):

రామంతాపూర్ బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండి జాంగిర్ కొద్దిరోజుల క్రితం తన వ్యవసాయ భూమిలో పనిచేస్తున్న సమయంలో ట్రాక్టర్ అదుపుతప్పడంతో చేతికి గాయాలయ్యాయి ఈ మేరకు ఈరోజు ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్లి జాంగిర్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ప్రమాదం ఎలా జరిగింది అని జాంగిర్ ని అడగగా వారు త్రుటిలో తప్పిన ప్రమాదాన్ని గురించి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వివరించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు సూరారం శంకర్, ఎస్ కే చాంద్ పాషా, సాగర్, రాజు, సర్వే సత్యయ్య, గోపాల్ , పోసాని పవన్ కుమార్, ఆనంద్ యాదవ్, రాజేష్ యాదవ్, ఆకాష్, తరుణ్, టోనీ, కాలనీవాసులు పాల్గొన్నారు.

# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు

నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ భవనాలు

త్వరలో గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నస్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించడం (రీఆర్గనైజేషన్)తో పాటు కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది.దీనిపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారు శనివారం రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్%-%రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తి ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టుకొని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకే చోట ఇంటిగ్రేటెడ్ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల , మేడ్చల్ జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి , పటాన్‌చెరువు కలిపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు.ఇంటి గ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతికి కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు.మొదటగా హైదరాబాద్‌లోని గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను, గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (టాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. తీసుకుంటామన్నారు.

# విద్యార్థుల వైద్య సంరక్షణ కోసం వైద్యాశాల సౌకర్యం







అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వైద్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన (ఇన్ఫర్మరీ రూమ్) వైద్యాశాల గదిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలసి స్కూల్ చైర్ పర్సన్ నిష్కాత్వ ప్రారంభించారు. ఈ సందర్బంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ... పాఠశాలలో నాణ్యమైన విద్యకోసం అందిస్తున్న సదుపాయాలతో పాటుపాఠశాల సమయంలో చిన్న గాయాలు, ఆకస్మిక అనారోగ్య సమస్యలు, మెడికల్ అత్యవసర పరిస్థితులలో విద్యార్థులు ప్రాథమిక వైద్య సహాయం పొందే ముఖ్యమైన సౌకర్యాన్ని స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ డిసిపి కుమారస్వామి,. ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, యూనిట్ డాక్టర్ వేణుమాధవ్, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# సేవలు తో పాటు, ప్రజా ఉద్యమాలు చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమే - నున్నా నాగేశ్వరరావు, కొల్లి సత్యనారాయణ







అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రజలకు అందుబాటులో వుండే విధంగా ప్రజలకు ఉచితంగా సేవలు అందించడంతో పాటు ప్రజా ఉద్యమాలు కూడా చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమే అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఐలూ ఆల్ ఇండియా నాయకులు కొల్లి సత్యనారాయణ తెలిపారు. సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, మరియు (బి వి కె) ఆధ్వర్యంలో జరిగే ప్రతి నెల నెలా ఉచిత మెడికల్ లో భాగంగా శనివారం మంచికంటి ఫంక్షన్ హాల్ లో జరిగిన సభలో వారు మాట్లాడారు. ప్రతి నెలా తప్పకుండా గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు జిల్లా వ్యాప్తంగా పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో వుందని, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహణ కూడా ప్రజా ఉద్యమాలు లాంటివి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఐలూ నాయకులు కొల్లి సత్యనారాయణ తెలిపారు.మనిషి జీవితంలో ఆరోగ్యం కాపాడుకోవడం ఒక ముఖ్యమైన బాధ్యత అని, నేటి నాగరిక సమాజంలో ఫాస్ట్ ఫుడ్ ఫలితంగా తక్కువ వయసులోనే బిపి షుగర్ తదితర అనారోగ్య సమస్యలు మనిషిని చుట్టుముట్టి తున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన వుందని పేర్కొన్నారు. మనిషి కి చదువు, ఆరోగ్యం వుండటం ద్వారా మంచి సమాజం ఏర్పడుతుంది అని తెలిపారు. మెడికల్ క్యాంపు లో మరింతగా రానున్న కాలంలో వైద్య సేవలు అందించడం కోసం తగిన ప్రయత్నాలు నడుస్తున్నాయి అని, ఈ నేపథ్యంలో ఈ ఉచిత క్యాంపు నిర్వహణ మరింతగా మెరుగు పరచడానికి వైరా రోడ్ లో జనరిక్ మెడికల్ షాపు ప్రారంభం చేసినట్లు తెలిపారు. ఇక్కడ అన్ని రకాల జనరిక్ మందులు తక్కువ ధరలో వస్తాయి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ కంటి పరీక్షలు, చెవి, ముక్కు గొంతు పరీక్షలు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి , షుగర్, ఫిట్స్ కు నెలకు సరిపడా మందులు అందించారు.ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు జి వై నరేష్ , పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, ప్రముఖ డాక్టర్లు నియాజ్ , షమా ఫిర్ దౌస్ , రాకేష్, సి.భారవి, కొల్లి.అనుదీప్, పి సుబ్బారావు, జి రాజేష్ , వెంకట్ రెడ్డి, బోడేపూడి విజ్ఞాన కేంద్రం నాయకులు వై.శ్రీనివాసరావు, బోడపట్ల.సుదర్శన్ ,పి సుబ్బారావు, రామారావు, పి.వాసు, అఫ్జల్, జె వెంకన్న బాబు, భద్రం, మల్లికార్జున్ రెడ్డి, పి.నాగేశ్వరరావు , వెంకటేశ్వర్లు, పి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యాలయంలో 4(1)బి వివరాలు ప్రదర్శించాలి .... ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు

## పారదర్శకంగా సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలి సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం కలెక్టరేట్ లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్టిఐ కమీషనర్





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రతి కార్యాలయంలో 4(1)బి వివరాలు ప్రదర్శించాలని ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు అన్నారు.కలెక్టరేట్ లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయాన్ని సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలోని ఆర్టిఐ సంబంధిత రిజిస్టర్ లను, వచ్చిన దరఖాస్తులను, పంపిన సమాధానాలను పరిశీలించారు. అనంతరం జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై గత కొన్ని రోజులుగా నిర్దిష్ట ఏర్పడినట్లు భావం అందరిలో వచ్చిందని, 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమీషన్ నియామకం కాకపోవడంతో 17 వేల కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కారం చేయడంతో పాటు అధికారులలో ఉన్న నిర్లిప్తత తొలగించాలనే ఉద్దేశ్యంతో జిల్లాల్లో పర్యటన చేపట్టామని అన్నారు. మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు పర్యటించామని అన్నారు. ఆర్టిఐ చట్టంపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించామని అన్నారు. నేడు ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి కార్యాలయాన్ని పరిశీలించామని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పీలేట్ అథారిటీ ల పేర్లు, ఫోన్ నెంబర్ లతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. 2005 పార్లమెంట్ ఆమోదించిన చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యాలయంలో 4(1) బి చార్ట్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని, అటువంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకొని వస్తున్నామని అన్నారు. అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేకుండా ప్రజలు కోరిన సమాచారం నిర్ధీత సమయంలో అందించాలని అన్నారు. ఆర్టిఐ చట్టం ప్రకారం అవగాహనతో అమలు చేస్తే అక్రమాలు తగ్గిపోతాయని అన్నారు. సంతాన సాఫల్య కేంద్రాలలో జరుగుతున్న అక్రమాల గురించి ఇటీవల వార్తలు వస్తున్నాయని, సమాచార హక్కు చట్టం ప్రకారం జిల్లాలో ఎన్ని సంతాన సాఫల్య కేంద్రాలు ఉన్నాయి, వాటి రిజిస్ట్రేషన్ ప్రక్రియ, నిబంధనలు పాటిస్తున్నాయా వంటి సమాచారం ప్రజలు తెలుసుకోవచ్చని అన్నారు. ప్రజలు సమాచారం అధికంగా తెలుసుకోవడం వల్ల జరిగే మోసాల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు.సామాన్యుడి చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. జిల్లా అధికారులు సమాచార హక్కు చట్టాన్ని తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు.... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



అక్షర కలం/ ఖమ్మం, ఎర్రుపాలెం,

పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.ఎర్రుపాలెం మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్, శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి ములుగుమాడు రీ సర్వే ప్రక్రియ, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు, భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల తహసిల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ యూత్ వింగ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా శ్యామ్ సుందర్ రెడ్డి నియామకం.....

(అక్షర కలం ప్రతినిధి ):



యువతకు ఆదర్శంగా నిలిచే లక్ష్యంతో, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ యూత్ వింగ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా శ్రీ వి. శ్యామ్ సుందర్ రెడ్డిని నియమించింది. సంస్థ గౌరవ ప్రచారక చైర్మన్ మాజిద్ ఖాన్ గారు ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని వెల్లడిరారు. శ్యామ్ సుందర్ రెడ్డి అంకితభావం, ఆయనకున్న నాయకత్వ లక్షణాలు యూత్ వింగ్‌ను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్తాయని సంస్థ విశ్వసిస్తోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గాంధీ సిద్ధాంతాలను యువతకు చేరువ చేయడం నా ప్రధాన లక్ష్యం. ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ, సంస్థ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను," అని అన్నారు. ఆయన పదవీకాలం ఒక సంవత్సరం పాటు ఉంటుంది, కానీ ఆయన నిబద్ధత, పనితీరు ఆధారంగా దీనిని పొడిగించే అవకాశం ఉంది. ఈ నియామకం పట్ల సంస్థ తరపున శ్యామ్ సుందర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

# బీసీల రిజర్వేషన్ల కోసమే ఇందిరా పార్క్ వద్ద కవిత నిరాహార దీక్ష...




నల్లగొండ :ఆగస్టు 2 ( అక్షర కలం ప్రతినిధి ):

బీసీల రిజర్వేషన్ కోసం తెలంగాణ జాగృతి(%ఱవశ్రీఖఅస్త్రఖఆ జీుస్త్రతీఏ్‌ఱ%) రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టబోయే 72 గంటల మహా నిరాహార దీక్షలో ప్రతి ఒక్క బీసీ పాల్గొనాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ ఉమ్మడి ఇంచార్జ్ఏరుకొండ రామ్ కోటి ప్రజాపతి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాచమళ్ళ బాలకృష్ణ పిలుపునిచ్చారు.యునైటెడ్ పూలే ఫ్రంట్, తెలంగాణ జాగృతి సంయుక్తంగా శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీలకు అతీతంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 4 నుంచి 7 వరకు హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద కవిత 72 గంటల పాటు నిరాహార దీక్ష చేపడుతున్నారని పేర్కొన్నారు.కొన్ని పార్టీలు రాజకీయ లబ్ధి కోసం బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ చేసిన పోరాటాలతోనే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్లో బీసీల కోసం రెండు బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించిందని గుర్తుచేశారు. 'గతంలో కాంగ్రెస్ పార్టీ దిల్లీలో నిర్వహించిన ధర్నాను ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీయే పట్టించుకోలేదన్నారు. ఇప్పుడూ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని చెప్పకుండా పార్టీపరంగా ధర్నా చేస్తామని చెప్పడం బీసీలను వంచించడమే. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలపకపోతే, రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన సవరణ బిల్లుకు గవర్నర్ ఆమోదముద్ర వేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు న్యాయపోరాటం చేయలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా నిరాహార దీక్ష వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఎరుకల సంఘం వెలుగు శంకర్, దళిత సంఘం రాములు, యాదవ సంఘం దోటి గణేష్,పగిళ్ల భాస్కర్,విశ్వకర్మ సంఘం శ్రీనివాస చారి,నరేష్,కుమ్మర సంఘం జిల్లా నాయకులు నగేష్, సంధ్యారాణి, మంజుల,తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

సూర్యాపేట జిల్లా నుండి నీట్ పి జి పరీక్షకు హాజరుకానున్న 230 మంది అభ్యర్థులు.

సూర్యాపేట, కోదాడలలో రెండు పరీక్ష కేంద్రాల ఏర్పాటు.

ఆదివారం (3.8.2025) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు నీట్ పీజీ పరీక్ష.





ఉదయం 7 గంటల నుండి 8.30 వరకు పరీక్ష కేంద్రంలోకి వచ్చేందుకు అభ్యర్థులకు అనుమతి.

ఆలస్యంగా వచ్చే అభ్యర్థులను పరీక్షకు అనుమతించడం





జరగదు- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

( అక్షర కలం ప్రతినిధి ):

సూర్యాపేటజిల్లాలో ఆదివారం( 3.8.2025) నిర్వహించనున్న నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని



ఎస్. వి. ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన నీట్ పీజీ ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి తనిఖీ చేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు సూర్యాపేట జిల్లా నుండి మొత్తం (230) మంది అభ్యర్థులు హాజరుకానుండగా, ఇందులో సూర్యాపేట ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రం నుండి (180) మంది, కోదాడలోని సనా ఇంజనీరింగ్ కళాశాల నుండి( 50 )మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష రాసేందుకు 2 కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు.అభ్యర్థులను ఉదయం 7 గంటల నుండి 8:30 లోపు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని, ఉదయం 8.30ని గంటలకు తప్పనిసరిగా ప్రధాన గేటును మూసి వేయడం జరుగుతుందని వెల్లడించారు. పరీక్ష ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటుందని , అభ్యర్థులు ఉదయం 7 గంటల నుండి 8.30 లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.నీట్ ప్రవేశ పరీక్షను పరీక్షను సవ్యంగా నిర్వహించేందుకుగాను, అవసరమైన అధికారులు ,సిబ్బందితోపాటు, గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాక అభ్యర్థులను తనిఖీ చేసేందుకు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. పరీక్ష సందర్భంగా అభ్యర్థులు చేయవలసిన, చేయకూడని పనులను ఆయన తెలియజేస్తూ........

అభ్యర్థులు సకాలంలో పరీక్షకు హాజరుకావాలి.

- ఒరిజినల్ అడ్మిట్ కార్డు( ప్రింటెడ్ ఫోటో తో కూడినది)), ఒరిజినల్ ఫోటో ఐడెంటిటీ కార్డు ( ఓటర్ ఐడి , పాన్ కార్డ్ ,డ్రైవింగ్ లైసెన్స్ ,ఆధార్ ,ఈ- ఆధార్ లేదా ప్రభుత్వం ద్వారా జారీ చేయబడిన ఫోటో గుర్తింపు కార్డు) లలో ఏదో ఒకటి తప్పనిసరిగా తీసుకురావాలి.
- ఫోటో గుర్తింపుకు సంబంధించి జిరాక్స్ కాపీలు లేదా మొబైల్ లో ఉండే గుర్తింపు కార్డులను అనుమతించడం జరగదు.
- పరీక్ష కేంద్రంలోకి మొబైల్ అనుమతి లేదు.
- ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరగదు.
- అభ్యర్థులు టీషర్ట్స్ ,షార్ట్స్ వంటి దుస్తులు కాకుండా సాధారణ దుస్తులను ధరించి రావాలి.
- అభ్యర్థులకు బదులు ఇతరులను పరీక్షకు అనుమతించడం జరగదు.
- పి డబ్ల్యు డి అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఎలాంటి అదనపు సమయం ఇవ్వడం జరగదు. అలాగే స్క్రైబ్ సౌకర్యం లేదు.
- పరీక్ష రాసేందుకు అవసరమైన కంప్యూటర్లు అదనంగా 10 శాతం కంప్యూటర్లను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది.
- పరీక్ష కేంద్రం పరిధిలో జామర్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.
- పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి వాహనాలు అనుమతించడం జరగదు.
- పరీక్ష కేంద్రం బయట నిర్దేశించిన పార్కింగ్ స్థలంలో వాహనాలు నిలపాలి.

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ జయలత, తహసిల్దార్ కృష్ణయ్య, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# సూర్యాపేట ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

- కలెక్టర్ తనిఖీ సమయంలో పలువురు డాక్టర్లు, సిబ్బంది విధులకు గైర్హాజరు
- సమయపాలన పాటించని డాక్టర్లు, సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్







( అక్షర కలం ప్రతినిధి):

ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసే వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని లేనట్లయితే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. విధులకు గైర్హాజరు కావడం, సమయపాలన పాటించకపోవడం వంటి వాటిని సహించబోమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మంచి వైద్యం అందిస్తారన్న నమ్మకంతో నిరుపేదలు ప్రభుత్వాసుపత్రులకు వస్తారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ వైద్యులపై ఉందని అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సూర్యాపేట ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు .జిల్లా కలెక్టర్ ఆసుపత్రి తనిఖీ సమయంలో పలువురు డాక్టర్లు,సిబ్బంది అప్పటివరకు విధులకు హాజరు కాకపోవటం ,అలాగే కొందరు డాక్టర్లు, సిబ్బంది ఆలస్యంగా విధులకు రావడాన్ని కలెక్టర్ గమనించారు. ఓ పి రిజిస్టర్,డాక్టర్లు,సిబ్బంది హాజరు రిజిస్టర్,బయో మెట్రిక్ రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. గైర్హాజరైన, ఆలస్యంగా విధులకు వచ్చిన డాక్టర్లు,సిబ్బంది పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయా విభాగాల వారిగా ఇలాంటి వారి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్ ను



ఆదేశించారు. విధులకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ఆసుపత్రిలోని జనరల్ వార్డ్, జనరల్ మెడిసిన్ వార్డ్, సర్జరీ వార్డ్ ,ఎమర్జెన్సీ ,సైకాట్రిక్ వార్డ్,తదితర వార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి రోగులతో ముఖాముఖి మాట్లాడారు. అత్యవసర చికిత్స విభాగంలో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న రోగితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని? అడిగి వివరాలను కనుక్కున్నారు. అనంతరం బ్లడ్ బ్యాంకును సందర్శించి బ్లడ్ బ్యాంకులో ఎన్ని యూనిట్ల రక్త నిలువలు ఉన్నాయని ఆరా తీశారు. ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన సువిన్ అనే బాలుడు ఆసుపత్రికి రాగా,ఆ బాలునితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి ఎందుకు వచ్చావని? ఏం చదువుతున్నావని? ఏ పాఠశాలలో చదువుతున్నావని అడిగారు . జ్వరం కారణంగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చినట్లు సువిన్ కలెక్టర్ కు చెప్పాడు. ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, ఆర్ ఎం ఓ విజయకుమార్, డాక్టర్లు విజయానంద్ ,లక్ష్మణ్ ,తదితరులు ఉన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955